RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సీ ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 88 పేజీలు: 08 శుక్రవారం12 సెప్టెంబర్ 2025

# తెలంగాణలో భారీ వర్షం



## ఇళ్లపై 50 లక్షల సౌర విద్యుత్తు వ్యవస్థలు

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు దంచి కొట్టాయి.. గురువారం కొన్ని జిల్లాల్లో కొద్ది గంటల్లోనే కుండపోత వర్షాలు కురవగా.. మరికొన్ని జిల్లాల్లో పొద్దంతా ఎడతెరిపి లేకుండా ముసురు పడింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రాకపోకలు స్తంభించాయి. పలుచోట్ల వాగులు, చెరువులు పొంగిపొర్లగా.. పంటపొలాలు మునిగిపోయాయి. గురువారం (ఉదయం 8.30 నుంచి రాత్రి 9 వరకు) అత్యధికంగా ములుగు జిల్లా జేడీ మల్లంపల్లిలో 19.40 సెంటీమీటర్ల వర్షం కురవగా.. రంగారెడ్డి జిల్లా గున్‌గల్‌లో 18 సెం.మీ., యాదాద్రి భువనగిరి జిల్లా కొలనుపాకలో 17.5, అదే జిల్లా మోటకొండూర్‌లో 16.5 సెం.మీ. వాన పడింది. ఇక మెదక్‌లో 3 గంటల్లోనే 17 సెం.మీ. కురవగా.. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలంలోని బోర్నపల్లిలో 2 గంటల్లోనే 16 సెం.మీ. వర్షం పడింది. మెదక్‌లో ఉదయం తొమ్మిదిన్నర గంటలకు సన్నగా ప్రారంభమైన వర్షం కాస్తా కాసేపటికి కుంభవృష్టిలా మారింది.



ప్రజా గొంతుక డెస్క్ పీఎం సూర్య ఘర్ పథకం దేశంలోని 20 లక్షల ఇళ్ల పైకప్పులపై సౌర విద్యుత్తు వ్యవస్థలు అమర్చామని, త్వరలోనే మరో 30 లక్షల ఇళ్లపై అమర్చి..మొత్తం 50 లక్షల నివాసాలకు ఈ సదుపాయాన్ని విస్తరించాలన్నది ప్రభుత్వ ప్రణాళికగా కేంద్ర కొత్త, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. మొత్తం కోటి ఇళ్ల పైకప్పులపై సౌర విద్యుత్తు వ్యవస్థలు అమర్చడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి గుర్తు చేశారు. 'కొన్ని రాష్ట్రాలు శరవేగంగా రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలను అమర్చుతున్నాయి. అందులో ఆంధ్రప్రదేశ్ కూడా ఒకటి. మరికొన్ని రాష్ట్రాలు యుటిలిటీ లెడ్ మోడల్‌కి అనుమతి ఇచ్చినట్లు మంత్రి తెలిపారు



## రేషన్ కార్డులో మార్పులు, చేర్పులు

ప్రజా గొంతుక డెస్క్ ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నారు. 15వ తేదీన మరో 9 జిల్లాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ఉంటుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తాజాగా ప్రకటన చేశారు. తీసుకున్న కార్డులో ఏమైనా తప్పులు ఉంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

## నాకొడుకు వైఎస్ఆర్ వారసుడు



ప్రజా గొంతుక డెస్క్ వైఎస్ షర్మిల తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి రాజకీయ భవిష్యత్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'వైఎస్ రాజారెడ్డి ఇంకా రాజకీయాల్లో అడుగే పెట్టలేదు. పెట్టక ముందే వైసిపి ఇంతలా రియాక్ట్ అవుతుంది అంటే ఇది భయమా ? బెదురా ? వాళ్ళకే తెలియాలి'అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. 'రాజారెడ్డి అని నా కొడుకుకి నామకరణం చేసింది స్వయంగా నాతండ్రి వైయస్సార్ వైసిపి సైతాన్ సైన్యం ఎంత అరిచి గోల పెట్టినా నా కొడుకు వైఎస్ రాజారెడ్డి నే. ఎన్ని కుక్కలు మొరిగినా దీన్ని మార్చలేరు. నాకొడుకు రాజశేఖర్ రెడ్డి వారసుడు'అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల స్పష్టం చేశారు

## దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణ



ప్రజా గొంతుక డెస్క్ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలబడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందుకే స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లను బీసిల కోసం కృషి చేస్తుంటే కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అడ్డుకుంటుందని సమావేశంలో మంత్రులు అభిప్రాయపడ్డారు.

## వాట్సాప్‌లోనూ జిహెచ్ఎంసి సేవలు...

ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్ నగరంలోని జీహెచ్ఎంసీ అధికారులు పౌరుల సౌకర్యం కోసం వాట్సాప్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు. దీంతో ఇకపై ప్రజలు ఆఫీస్ వరకు వెళ్లకుండానే ఇంట్లో నుంచే తమ ఫోన్‌లోని వాట్సాప్ ద్వారా తమ సమస్యలపై ఫిర్యాదులు చేయడం, పన్నులు చెల్లించడం చేయవచ్చు. ఇందుకోసం అధికారులు ఏఐ ఆధారిత సరికొత్త వాట్సాప్ చాట్‌బాట్‌ను కూడా రూపొందిస్తున్నారు. మీ సమస్యలపై మీకు ఏవైనా ప్రశ్నలు ఉంటే మీరు ఈ చాట్‌బాట్ ద్వారా వాటని క్లియర్ చేసుకోవచ్చు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం12 సెప్టెంబర్ 2025



# వంక భాస్కర్ మరణం బీజేపీ పార్టీకి తీరని లోటు.. శ్రీరాములు

వంక భాస్కర్ నివాసానికి వెళ్లి నివాళులర్పించిన శ్రీరాములు యాదవ్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 11:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ మండలం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామ వాస్తవ్యులు, వంక భాస్కర్ ఉదయం స్వర్గస్తులయ్యారు...విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు నివాసానికి వెళ్లి వంక భాస్కర్ గారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాములు వంక భాస్కర్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాజీ కార్పొరేటర్లు గూడెపు ఇంద్రసేన, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, బిజెపి కార్పొరేషన్ ఉపాధ్యక్షులు వంక ప్రభాకర్ తదితరులు నివాళులు అర్పించారు.



# పొద్దునే కిచ్చెన్న ప్రత్యక్షం - కాలనీవాసుల పరేషాన్

కేఎల్ఆర్ ట్రస్టు ద్వారా కాలనీల్లో సీసీ కెమెరాలు ఆర్కేపురం డివిజన్ మార్గదర్శి, టెలిఫోన్ కాలనీవాసుల హర్షం (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 11:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో కిచెన్న గారి లక్ష్మారెడ్డి.... మాట్లాడుతూ ఛాయ్ ఫే చర్చ... కాలనీ సమస్యలు వాటి పరిష్కారానికి మార్గాలు ఏంటీ అంటూ ప్రశ్నించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.విషయం: ఉదయమే (పొద్దునే) వాకర్స్ తో మాట్లాడిన కె ఎల్ ఆర్ .. మార్గదర్శి, టెలిఫోన్ కాలనీ పెద్దలతో టీ, బిస్కెట్ తో చర్చలు మొదలు పెట్టారు. వయసులో పెద్దవారికి నమస్కరిస్తూ... రిస్కూలను తీరుస్తానని హామీ ఇచ్చారు.లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారి రాకతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.సేవకుడే నాయకుడు అంటూ... రైతుబజార్లు - విద్యావాలంటీర్లకు తెరతీసిన కేఎల్ఆర్ సేవలను గుర్తు చేశారు కాలనీ సీనియర్లు.చిరు సన్మానం - సత్కారంతో సంతోషం వ్యక్తం చేసిన సీనియర్ సిటిజన్స్... ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

# మేనల్లుడు చేతిలో అత్త దారుణ హత్య





వెంకటాపురం సెప్టెంబర్ 11 ప్రజా గొంతుక రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలం వీఆర్కేపురం పంచాయతీ పరిధిలోని చొక్కాల గ్రామంలో గురువారం ఉదయం దారుణ హత్య జరిగింది. మేనల్లుడు తన మేనత్త కొండగొర్ల ఎల్లక్క (55)ను పదునైన ఆయుధంతో దారుణంగా హతమార్చాడు. ఇంటి సమీపంలోని సిమెంట్ రోడ్డుపై ఎల్లక్కను అడ్డగించి తల, మెడపై నరికి చంపినట్లు పోలీసులు తెలిపారు. వ్యసనాలకు బానిసై డబ్బులు కోసం తరచూ మేనత్తతో పాటు కుటుంబ సభ్యులతో గొడవలు పెట్టుకునే వాడని గ్రామస్తులు చెబుతున్నారు. తండ్రి కొన్ని సంవత్సరాల క్రితం మృతిచెందగా, ఆ మరణంపై కూడా అనుమానాలు వ్యక్తమైనట్లు సమాచారం. మాదక ద్రవ్యాలకు బానిసైన గ్రామంలో జులాయిగా తిరుగుతూ తరచూ గొడవలు సృష్టించేవాడని స్థానికులు ఆరోపించారు. ఈ క్రమంలో గురువారం ఉదయం మేనత్తపై దాడి చేసి దారుణానికి ఒడిగట్టాడు. సమాచారం అందుకున్న వెంటనే వెంకటాపురం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్, ఎస్సై కే. తిరుపతిరావు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితులను పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వెంకటా పురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చొక్కాల గ్రామం పరిసరాల్లో ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది.



# హైదరాబాద్‌లో అంతర్జాతీయ మోటార్ స్పోర్ట్ ఆవిష్కరణ

తెలంగాణ క్రీడా ప్రగతికి కొత్త దిశలో అడుగు శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 11 (ప్రజా గొంతుక) :హైదరాబాద్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో మోటార్ స్పోర్ట్‌ను పరిచయం చేస్తూ ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ వేడుకలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి, ఉపాధ్యక్షురాలు సోనిబాలా దేవి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఎంపీ జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.క్రీడా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ "యువత సాధికారత కోసం ప్రపంచ స్థాయి వేదికలు, శిక్షణ అవకాశాలు సృష్టించడం తెలంగాణ లక్ష్యం. జీఎంసీ బాలయోగి స్టేడియం కలలను సాకారం చేసే వేదిక. మోటార్ స్పోర్ట్ పోటీతత్వం, స్థిరత్వం, వ్యక్తిగత వృద్ధికి అద్భుతమైన ఉదాహరణ. ఇలాంటి అంతర్జాతీయ లీగ్‌లు తెలంగాణలో ఉద్యోగాలు, పెట్టుబడులు, అవకాశాలకు దారితీయగా రాష్ట్రాన్ని ప్రపంచ క్రీడా పటంలో నిలుపుతాయి" అని అన్నారు.సహ వ్యవస్థాపకుడు ఈషాన్ లోఖండే మాట్లాడుతూ మోటార్ స్పోర్ట్ పట్ల ఉన్న అభిరుచికి ఇది ప్రతిబింబం. హైదరాబాద్ యువతకు క్రీడా, వినోద అవకాశాలు తీసుకురావడం మా లక్ష్యం. రాష్ట్ర ప్రభుత్వం, సాట్స్ మద్దతు శక్తివంతమైన క్రీడా పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తున్నదని ఈ లీగ్ రుజువు చేస్తోంది. ఇది కేవలం రేసింగ్ కాదు %-% అథ్లెట్లకు మార్గాలు సృష్టించడం, తదుపరి తరాన్ని స్ఫూర్తి పరచడం కూడా" అన్నారు.ఈ వేదికలు భద్రతా ప్రమాణాలతో నిర్మాణమై, ఈవెంట్ అనంతరం తక్షణమే సాధారణ కార్యకలాపాలు పునఃప్రారంభించుకునేలా ఉంటాయి. ప్రభుత్వానికి ఆదాయ వనరులుగా, ప్రైవేట్ రంగానికి పెట్టుబడి అవకాశాలుగా, యువతకు నైపుణ్యాభివృద్ధి దిశగా దోహదపడతాయి. హైదరాబాద్‌ను ఆతిథ్య నగరంగా ఎంపిక చేయడం ద్వారా రాష్ట్రం అంతర్జాతీయ క్రీడా కేంద్రమై నిలుస్తోందని నిర్వాహకులు స్పష్టం చేశారు.



# త్రిబుల్ ఆర్ రోడ్ లో కోల్పోతున్నవ్యవసాయ రైతులకు

నష్టపరిహారం ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోమల వెంకటయ్య యాదవ్ డిమాండ్.(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):మర్రిగూడ మండల పరిధిలోని భూమిని కోల్పోయిన వ్యవసాయ రైతులకు కోటి రూపాయలు చొప్పున చెల్లించి ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు దోమల వెంకటయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్రిబుల్ ఆర్ రోడ్ వేస్తే భూమికి భూమి ఇవ్వాలని ఓపెన్ వాల్యుయేషన్ భూమి మీద నాలుగు రెట్లు పెంచి తగిన నష్టపరిహారం ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతులకు తెలవకుండా ఆన్లైన్ మెంట్ రూపొందించిన ఆన్లైన్ మెంట్ రద్దు చేయాలని దామర భీమనపల్లి, సరంపేట, వట్టిపల్లి ,బట్లపల్లి , రైతులకు ఆమోదం లేకుండా ఆన్లైన్ మెంట్ రూపొందించడం సరియైనది కాదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన పుప్పాల యాదయ్య, మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు చిన్న, గునుగంటి శ్రీరాములు, కాసర్ల అంజయ్య, దేవరకొండ సత్తయ్య, వీరమల్ల మల్లేష్, సత్యనారాయణ రెడ్డి, వరికుప్పల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో , ఎస్సై , ఎంఈఓ లను మర్యాదపూర్వంగా కలిసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా మండల కమిటీ సభ్యులు







వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 11 సెప్టెంబర్ 2025. చెన్నారావుపేట మండలంలోని గౌరవ ఎమ్మార్వో మహమ్మద్ హబిత్ హలీ , మరియు ఎస్సై రాజేష్ రెడ్డి మరియు ఎంఈఓ సరళ లను మర్యాదపూర్వకంగా కలసి , ప్రజా సమస్యలపై చొరవ తీసుకొని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా చూడాలని సంగెం రమేష్ నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంద నరేష్, ఉపాధ్యక్షురాలు అలువాల కళ్యాణి, ప్రధాన కార్యదర్శి నూనె తిలక్, మండల అధికార ప్రతినిధి భూక్య రాజు నాయక్, శివ, కేతిడి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుంది.




రాజీ పడితే ఇద్దరు గెలిచినట్లే.. : పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా .ప్రజా గొంతుక న్యూస్/రామగుండం/రిపోర్టర్ నూక రాందాసు రాజీమార్గం రాజమార్గమని, కక్షలు, కార్పణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఈ మేరకు ఈరోజు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ నెల 13వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గ మని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను లను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# గ్రామలకు కాంగ్రెస్ నూతన కమిటీలు ఎన్నిక - ముఖ్య అతిథి మండలఅధ్యక్షుడుసిద్దనరమేష్







వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 11 సెప్టెంబర్ 2025. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి ఆదేశాల మేరకు చెన్నారావుపేట మండలంలోని, పలు గ్రామాల్లో నూతన కమిటీ ని ఎన్నుకున్నట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్అన్నారు. మండలం లోని జోజిపేట ,కల్ నాయక్ తండా గ్రామాల్లో నూతన గ్రామ కమిటీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం అనంతరం, గ్రామాల్లో నూతన కమిటీల నియామకల్లో భాగంగా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ మాట్లాడుతూ.., చెన్నారావుపేట మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. జోజిపేట కల్ నాయక్ తండా గ్రామ అధ్యక్షులుగా దాసరి దిలీప్ , గుగులోత్ గోవింద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జోజిపేట గ్రామ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గా గుగులోత్ వీరమ్మ ఎన్నికయింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామ కాంగ్రెస్ నాయకులు మా పై నమ్మకంతో అవకాశాన్ని ఇచ్చిన గ్రామ కాంగ్రెస్ నాయకులకి, కార్యకర్తలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామం నుండి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ,జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ ,మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, మండల ఉపాధ్యక్షులు పెరుమాండ్ల మల్లా రెడ్డి, యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, పురం మల్లయ్య, తిరుపతి, లావుద్యా దేవరాజు, బానోతు రాజేందర్, గణేష్ ,లక్ష్మణ్, రాములు ,అంగోతు రవి ,నర్సింహ, బాలాజీ ,రాహుల్, కొమ్మాలు, మోహన్, ప్రకాష్ ,రాజేష్, రవి, వీరు ,మంగ్య, నరేందర్, జోవర్, విజెందర్ ,రఘు, కళ్యాణ్ ,రాజేష్, సాగర్ ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జి ఎఫ్. మండల స్థాయి క్రీడల్లో అదరకొట్టిన మహాత్మా జ్యోతిబా పూలే బాలురు





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం ,జిల్లా ఎస్ జి ఎఫ్. మండల స్థాయి క్రీడల్లో అదరకొట్టిన మహాత్మా జ్యోతిబా పూలే బాలురు కొత్తగూడెం కొత్తగూడెం ప్రగతి మైదానం లో జరిగిన అండర్-14%ఉ%17 ఎస్ జి ఫ్ మండల స్థాయి క్రీడల్లో కొత్తగూడెం మహాత్మా జ్యోతిబా పూలే బాలుర పాఠశాల నుండి 37 మంది విద్యార్థులు జోనల్ స్థాయిలో ఎస్.జి.ఎఫ్ క్రీడలకు ఎంపికయ్యారు. అథ్లెట్ అండర్-14 ముగ్గురు విద్యార్థులు అండర్ -17 ముగ్గురు విద్యార్థులు వాలీబాల్, ఖో-ఖో, కబడ్డీ అండర్-14 మరియు అండర్-17 క్రీడల్లో మొత్తం 37 మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది.ప్రిన్సిపాల్ కె.రామ్ సింగ్ మరియు ఏటీపీ రాధిక డి దబ్ల్యూ వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యాయబృధం విద్యార్థులను అభినందించారు ఇంతటి విజయానికి కృషి చేసిన కోచ్ పి.ఈ.టి.సుధాకర్ ని ప్రశంసించారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## అందెల శ్రీరాములుకి మహా లడ్డు ప్రసాదాన్ని అందించిన శ్రీ వెంకటేశ్వర డెవలపర్స్ సభ్యులు

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 11:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రులు పూజలు అందుకున్నటువంటి మహాగణపతి యొక్క లడ్డూను వేలం పాటలో శ్రీ వెంకటేశ్వర డెవలపర్స్ 3లక్షల 75 వేలకు దక్కించుకున్న సందర్భంగా వివేకానంద యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులతో కలిసి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు ని నివాసంలో కలిసి మహా లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ బిజెపి కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, సహకార బ్యాంక్ డైరెక్టర్ తోట ప్రతాప్ రెడ్డి, మహంకాళి అమ్మవారి ఆలయ చైర్మన్ ఏనుగు సంజీవ రెడ్డి, ఏనుగు రఘుమా రెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, తోట అరవింద్ రెడ్డి, తోట మహేష్ రెడ్డి, అనిల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బంగారి బాలకృష్ణ, అనిల్, గడ్డం రాఘవేందర్ రెడ్డి, సుమన్, కీసరి శ్రీకాంత్ రెడ్డి, వివేకానంద యూత్ అధ్యక్షులు అవినాష్ తదితరులు పాల్గొన్నారు.




## నాగులవంచలో గ్రామసభ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు చింతకాని మండల పరిధిలోని నాగులవంచ గ్రామపంచాయతీలో గ్రామ సభను నిర్వహించారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల అమలు గురించి చర్చించారు.గ్రామంలో బ్లీచింగ్ నిర్వహించాలని గ్రామస్తులు కోరగా గ్రామపంచాయతీ కార్యదర్శి తప్పనిసరిగా బ్లీచింగ్ చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీ కార్యదర్శి పనితీరుపైజిగ్రామస్తులు సానుకూలంగా స్పందించారు.కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బి చిరంజీవి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య మండల టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ డివిజన్ సిపిఎం కమిటీ సభ్యులు ఆలస్యం రవి సీనియర్ జర్నలిస్ట్ నన్నక అప్పారావుయువజన కాంగ్రెస్ నాయకులు ఆలస్యం శంకర్ సిపిఎం నాయకులు కందరబోయిన కొండలరావు ఐకేపీ సీసీ భాస్కర్ విఓఏ లు గురిజాల విక్టోరియా హెప్సిబా మందశిరీష,అంగన్వాడీ టీచర్ పడిశాలసుజాతగ్రామ పంచాయతీ సిబ్బంది దేశబోయినకొండలు కంభంపద్మ,భహాటం ఫణిరాజు కందిమళ్ళబుచ్చిబాబు మందరాజ్కుమార్ తురకవెంకటేష్ పడిశాలగోపి ఓర్సుపుష్ప,బాషా సాహెబ్ పడిశాలయశోదతదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర పోలీసులను అభినందిస్తున్నాం

గంజాయి,డ్రగ్స్ మాఫియా పై ఉక్కు పాదం మోపాలి డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గుడ్డేటి సుర్జీత్ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ హైదరాబాద్ చర్లపల్లి ఇండస్ట్రియల్ ప్రాంతంలో 12 వేల కోట్ల విలువైన మెఫీడ్రోల్ డ్రగ్స్ ను మహారాష్ట్ర పోలీసులు పట్టుకోవడం జరిగింది గత కొంతకాలంగా చర్లపల్లి లో కెమికల్ కంపెనీ పేరుతో డ్రగ్స్ తయారు చేస్తూ దేశ విదేశాలకు తరలిస్తున్నారు బొంబాయి బంగ్లాదేశ్ చెందిన యువతని అరెస్టు చేయడంతో మహారాష్ట్ర పోలీసులు ఆపరేషన్ నిర్వహించి రోజువారి కూలీలుగా అక్కడ పనిచేస్తున్నట్టు వెళ్లి దీని బట్ట బయలు చేయడం జరిగింది. ఆపరేషన్ నిర్వహించిన మహారాష్ట్ర పోలీసులను అభినందిస్తున్నాం.అదేవిధంగా




తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ నిఘా వ్యవస్థ పూర్తిగా డ్రగ్స్ అరికట్టడంలో విఫలం అయిందని ఈ ఘటన ద్వారా తెలుస్తుంది.డివైఎఫ్ఐ గా గంజె డ్రస్సును అరికట్టాలని జిల్లాలో సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నారు.కావున ప్రభుత్వం కెమికల్ పరిశ్రమల పేరుతో డ్రగ్స్ తయారు చేస్తున పరిశ్రమల మీద దృష్టి పెట్టాలన్నారు దేశంలోనే అతిపెద్ద డ్రగ్స్ తయారీ మూట తెలంగాణలో పట్టుబడడం అనేది భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుంది.

# బస్సు రాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం

ఆరు సంవత్సరాలుగా సుల్తాన్పూర్ ప్రజలకు బస్సు రాకపోవడం వలన రోడ్డు ఎక్కిన ప్రజలు మీదాని డిపో ఎస్టిఐ గురు స్వామికి వినతి పత్రం అందజేసిన నాయకులు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 11:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ సుల్తాన్పూర్ మున్సిపాలిటీ లో ఆరు సంవత్సరాలుగా సుల్తాన్పూర్ ప్రజలకు బస్సు రాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం %-% వెంటనే బస్సు నడపకపోతే ప్రజలు రోడ్డెక్కే పరిస్థితి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుల్తాన్పూర్ గ్రామ ప్రజలు ఆరు సంవత్సరాలుగా ఒక్క ఆర్టీసీ బస్సు కూడా రాకపోవడంతో తీవ్ర అవమానకర పరిస్థితుల్లో జీవిస్తున్నారు. వృద్ధులు, మహిళలు, గర్భిణీ స్త్రీలు, రైతులు, విద్యార్థులు ప్రతిరోజూ ప్రయాణం కోసం నరకయాతన పడుతున్నారు. అంతేకాకుండా కాలేజీకి వెళ్లే సమయం తిరిగి వచ్చే సమయంలో విద్యార్థినీలు ఆకతాయిలో అల్లర్ల ఎదురుకోవడం జరుగుతుందిమల్లాపూర్ మీదుగా సుల్తాన్పూర్ గ్రామం పక్కనుండి పహాడ్ షరీఫ్, ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్, తుక్కుగూడ, కందుకూర్, కడ్తాల్, అమంగల్, కల్వకుర్తి వంటి ప్రదేశాలకు అనేక ఆర్టీసీ బస్సులు వెళ్తున్నా, సుల్తాన్పూర్ ప్రజలపై మాత్రమే అధికారులు పీడన మోపుతూ బస్సు ఆపకపోవడం గ్రామ ప్రజల్లో ఆగ్రహం రగిలిస్తోంది.ఈ అన్యాయాన్ని గ్రామస్తులు భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములన్న దృష్టికి తీసుకురావడంతో, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో, గ్రామ ప్రజలు కలిసి మీధాని డిపో ఎస్ టి ఐ గురు స్వామికి వినతి పత్రం సమర్పించారు.బిజెపి నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్పష్టంగా హెచ్చరిస్తూ %-% "తక్షణమే బస్సు సేవలు ప్రారంభించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవు. ఆరు సంవత్సరాల నిర్లక్ష్యం ఇక మించదు" అని గట్టిగా తెలిపారు.ఈ నేపథ్యంలో డిపో అధికారులు సానుకూలంగా స్పందించి, త్వరలో సుల్తాన్పూర్ గ్రామ ప్రజల సౌకర్యార్థం బస్సు సేవలు ప్రారంభమవుతాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో బ్యాంక్ డైరెక్టర్ ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, కార్పొరేషన్ జనరల్ సెక్రెటరీ రావుల మల్లేష్ సుల్తాన్పూర్ గ్రామస్తులు ఏను యాదిరెడ్డి, రామాచారి, కళ్లెం మురళీధర్ రెడ్డి, రవి, మలేష్, జి. నర్సింహా, బీజేవైఎం నాయకులు కిరణ్ రాజ్ కే. జోగయ్య, దేవమ్మ, జయమ్మ, ఈరమ్మ, కృష్ణవేణి, యాదమ్మ, మంగమ్మ, నిర్మల, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మరో ఐదు రోజులు భారీ వర్షాలు జిల్లా ప్రజలు జాగ్రత్త గా ఉండాలి. జిల్లా కలెక్టర్

ప్రజాగొంతుక న్యూస్. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ జిల్లాలో 5 రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని కావున జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. జిల్లాలో నేటి నుండి 5 రోజుల వరకు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ



సమాచారం అందించిందని వాతావరణం శాఖ సూచనల మేరకు ఇప్పటికే జిల్లాలో అధిక వర్షాల వలన కలిగిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అధిక వర్షపాతం కురిస్తే గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో చురుగ్గా వ్యవహరించి ముంపునకు గురయ్యే ప్రాంతాలు, అధికంగా ఓవర్ ఫ్లో అయ్యే ప్రాజెక్టులు, చెరువులు, ప్రమాదకరంగా ప్రవహించే వాగులు, వంకలు, తడిచిపోయిన పాత ఇండ్లు, భవనాలు, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తదితర అన్ని ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేసి జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలని, అదేవిధంగా గ్రామాలు, మండలాలు మరియు మున్సిపాలిటీల వారిగా ఎప్పటికప్పుడు పరిస్థితులను జిల్లా స్థాయిలో తెలియజేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని, చేపలు పట్టుటకు, పశువులు, గొర్రెలను నీటి వనరుల వద్దకు వెళ్ళరాదని ప్రభుత్వ అధికారుల సూచనలను పాటిస్తూ ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 08468- 220069కు సమాచారం అందించి జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని సూచించారు.

## టీడీపీ కార్యకర్తకు ఘన నివాళులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండల పరిధిలోగల మడుపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త పిడుగుపాటుతో మరణించిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకొని టిడిపి నాయకునికి నివాళులు అర్పించిన టిడిపి భృందం తన మిర్చి తోటలో అరక పాటు చేయిస్తున్న టిడిపి కార్యకర్త రైతు గడిపూడి వీరభద్రరావు పిడుగుపడి మరణించారు.వారి పార్థివ దేహానికి ఖమ్మం జిల్లా పార్లమెంట్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వీరభద్రరావు మరణం తెలుగు దేశం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని కుటుంబసభ్యులుల ధైర్యంగా ఉండాలని కోరారు. మృతి చెందిన గుడిపూడి వీరభద్రరావుకి తెలుగు దేశం పార్టీ సభ్యత్వం ఉండుట



వలన ప్రమాద భీమా తాలూకు 5లక్షల రూపాయల క్లయిమ్ కు మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయానికి తగు సమాచారం అందించటం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో మధిర పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు యువత నాయకులు దౌపాటి అనిల్ వూట్ల నవీన్ వూట్ల చినికృషమూర్తి పుచ్చకాయల వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాలను నిర్మిచుకొనేలా లబ్ధిదారులకు ప్రోత్సహం అందించాలి. గృహ నిర్మాణా ప్రాజెక్టు డైరెక్టర్.విజయపాల్ రెడ్డి

ప్రజగొంతుక న్యూస్.. ప్రతినిధి కామారెడ్డి. కరుణాకర్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని గృహాలను నిర్మించుకోవాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. విజయపాల్ రెడ్డి లబ్ధిదారులకు సూచించారు.




గురువారం బాన్సువాడ మండలంలోని కోనాపూర్, సంగోజీపేట గ్రామంలో పీడీ హౌసింగ్ పర్యటించి వివిధ నిర్మాణ దశలలో నిర్మాణంలో ఉన్న ఇండ్లను పర్యటించి లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ మెంబర్లకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమునకు సంబంధించి పూర్తి అవగాహన కల్పించినారు మరియు వారి యొక్క సందేహములను నివృత్తి పరిచారు .ఇట్టి కార్యక్రమంలో లబ్ధిదారులకు వారు స్వయంగా స్టేజి ఫోటోలను అప్లోడ్ చేయు వివరములను మరియు లబ్ధిదారులు ఏదైనా వివరములు మరియు సమస్యలు విన్నవించుటకై ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18005995991 గూర్చి వివరించడం జరిగింది. ఇట్టి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమునకు సంబంధించి అవసరమగు ఇసుకను ప్రభుత్వం సంబంధిత మండల రెవెన్యూ అధికారి ద్వారా లబ్ధిదారులు ట్రాక్టర్ కిరాయి,లేబర్ ఏర్పాటు చేసుకొని ఉచితంగా సరఫరా చేయబడుటకు వివరములను తెలియజేసినారు. ఇట్టి గృహ నిర్మాణములకు సంబంధించి ఎవరికిని ఎలాంటి డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదని, ఇవ్వకూడదని తెలియజేయడం జరిగినది. లబ్ధిదారులు తమకు సంబంధించిన వివరాలను ఇందిరమ్మ వెబ్సైట్లో స్వయంగా తెలుసుకోవచ్చునని ఇందిరమ్మ ఇండ్ల ప్రభుత్వ వెబ్సైట్ గురించి తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో %గూ% గోపాల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (హౌసింగ్), వినీత్ ఏ ఈ (హౌసింగ్), బాన్సువాడ గార్లు, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మధిర పంపింగ్ వెల్ రోడ్డు దుస్థితి

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర లడక బజారు పంపింగ్ వెళ్లే రోడ్డు నందు అండర్ గ్రౌండ్ పైపులు వేసే నిమిత్తం రోడ్డును అభివృద్ధి పేరుతో పూర్తిగా ధ్వంసం చేయడం జరిగింది. ఈ రోడ్డు ద్వారా ప్రతిరోజు వ్యవసాయం కోసం వెళ్లే కూలీలు రైతులు శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయానికి వెళ్ళు భక్తులు మహిళలు పిల్లలు రాకపోకలు సాగిస్తున్నారు.ప్రస్తుతం ఈ రోడ్డు ద్విచక్ర వాహనములు మరియు కాలినడక కూడా అనుకూలంగా లేదు .బుధవారం రాత్రి ఈ రోడ్డు ద్వారా ప్రయాణం చేసే వారు ఆరుగురు




వ్యక్తులు కింద పడిపోయినారు .దయచేసి సంబంధిత అధికారులు ఈ రోడ్డును పూర్తిగా నడకకు అనుకూలంగా మార్చగలరని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం12 సెప్టెంబర్ 2025

## ఫోటో ఎక్స్పో పోస్టర్ లను ఆవిష్కరించిన మల్దకల్ ఇంచార్జి తహసిల్దార్ ఝాన్సీ రాణి

ప్రజాగొంతుక/మల్దకల్/సెప్టెంబర్11:మల్దకల్ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంల ఆవరణలో ఈరోజు ఇంచార్జి తహసిల్దార్ చేతుల మీదుగా ఈనెల 19, 20, 21 న హైదరాబాదులో ఓం కన్వెన్షన్ నర్సింగ్ లో జరిగే ఫోటో ఎక్స్పో పోస్టర్లను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మల్దకల్ మండల ఫోటో %ఁ% వీడియోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు మరియు సీనియర్ ఫోటో గ్రాఫర్లు వివిధ గ్రామాల ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.




## దశ దిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి నివాళు లర్పించిన మధిర రిజిస్టర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పాగి బాలస్వామి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో పంచాయతీ ఆఫీసు సబార్డినేట్ గా పనిచేసి ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందిన పగిడిపల్లి ప్రసాద్ తండ్రి పగిడిపల్లి భాస్కర్ చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన మధిర రిజిస్టర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పాగి బాలస్వామి సహాయ కార్యదర్శి వేములకొండ రాము దుబాసి రాజేశ్, ప్రచార కార్యదర్శి కె శ్యామ్ రిజిస్టర్ ప్రెస్ క్లబ్ సభ్యులు పసుపులేటి శ్రీనివాస రావు కందుకూరి నరేష్ గద్దల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## నోముల మారయ్య మృతి బాధాకరం

భువనగిరి సెప్టెంబర్ 11 ప్రజా గొంతుక ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లాలోని రామన్నపేట మండలం నీర్నెముల గ్రామానికి చెందిన నోముల మారయ్య మాజీ జడ్పిటిసిగా పనిచేసే ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో సమాచారం తెలియగానే నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పార్థీవ దేహం పై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు



# హింస వెట్టిచాకిరి అణచివేత నుంచి పుట్టిన చైతన్యమే తెలంగాణ సాయుధ పోరాటం

రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో బెజవాడ రవిబాబు ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర : హింస,వెట్టిచాకిరి అణచివేత నుంచి పుట్టిన చైతన్యమే తెలంగాణ సాయుధ పోరాటం అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు మధిర మండల పరిధి తొండల గోపవరం గ్రామంలోని రైతాంగ సాయుధ పోరాట యోధులు నల్లమల గిరిప్రసాద్ స్మారక వద్ద ప్రారంభమయ్యాయి.ముందగా సిపిఐ నేతలు గిరి ప్రసాద్ స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారోత్సవాలకు సూచికగా అరుణ పతాకాన్ని బెజవాడ రవిబాబు ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంఏ రహీం మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు రైతాంగ సాయుధ పోరాటం వారోత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో బెజవాడ రవి బాబు మాట్లాడుతూ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర గొప్పదని భూమి భుక్తి వెట్టిచాకిరీ విముక్తి కోసం తమ ప్రాణాలు అర్పించి పోరాటం కొనసాగించారని అన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గార్ల,బయ్యారం, ఇల్లెందు ప్రాంతాల్లో నిజాం సర్కార్కు వ్యతిరేకంగా ఉద్యమాలు జరిగాయని దీంతో రజాకార్ల తూటాలకు 50 మంది దాకా బలయ్యారని వారి మృతదేహాలను గ్రామాల్లో ఊరేగించి పైశాచికానందం పొందారని తెలిపారు.మధిర నియోజకవర్గంలో ప్రతి ఊరు నిజాంకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిందని మధిర పక్కనుండే అల్లీనగరం గ్రామస్తులు రజాకార్లను తరిమి తరిమి కొట్టారని తర్వాత..మరింత సేనలతో వచ్చిఇళ్లు తగలబెట్టి గ్రామంలో విధ్వంసం సృష్టించారని తెలిపారు.గోవిందపురంలోఇలాంటి ఘటనే జరిగిందని తెలిపారు.రజాకార్ల అరాచకాలతో చితికిపోయిన బతుకులన్నీ కమ్యూనిస్టు నాయకుల పిలుపుతో బంధుకులు పట్టి ముందుకు కదిలాయి పలుగు,పారా,కారం,రోకలి బరిసెలు ఇలా ఏది దొరికితే అది పట్టుకొని ఆడ మగ అనే తేడా లేకుండా అంతా సాయుధులై ముందుకు కదిలి,నిజాం పోలీసులకు రాజాకారులకు కమ్యూనిస్టులు చమటలు పట్టించారని తెలిపారు.ఈ పోరాటంలో మధిర ప్రాంతం నుండి నల్లమల గిరి ప్రసాద్,వాసిరెడ్డి వెంకటపతి ఇంకా అనేక మంది నేతలు రజాకారులను తరిమి కొట్టారని తెలిపారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఫలితంగా ఈ ప్రాంతంలో 10లక్షల భూములను పేదవారికి పంచినట్లు గుర్తుచేశారు.నాలుగు వేల మంది అమరవీరుల బలిదానంతో స్వరాజ్యాన్ని సాధించారని అన్నారు.రైతంగ సాయిధ పోరాట స్ఫూర్తితో ప్రజా ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు,సిపిఐ సీనియర్ నాయకులు మంగళగిరి రామాంజనేయులు చెరుకూరి వెంకటేశ్వర్లు మడుపల్లి లక్ష్మణ్ తలారి రమేష్ కొండూరి నాగేశ్వరావు రంగు నాగ కృష్ణ పరుచూరి రాము జిల్లా బ్రమ్మం గోపి తదితరులు పాల్గొన్నారు.





# సేవ పక్ష 2025 సమావేశం ప్రారంభం.

-భారతీయ జనతా పార్టీ మల్దకల్ మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండలం కేంద్రంలోని బిజెపి నాయకులతో కలిసి, భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో "సేవ పక్షం %-% 2025" కార్యక్రమానికి సంబంధించిన సమావేశం నిర్వహించబడింది.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా జోగులాంబ గద్వాల జిల్లా ఉపాధ్యక్షుడు బలిగేరా నల్లా రెడ్డి హాజరై "సేవా పక్షం" కార్యక్రమాలను అవగాహన కల్పించారు. 17.09.2025 %-% అన్ని మండలాలు, మున్సిపాలిటీలలో రక్తదాన శిబిరాలు నిర్వహించాలి. ప్రతి శిబిరంలో కనీసం 75 యూ నిట్ల రక్తంసేకరించాలి. 18.09.2025 మహిళా మోర్చా ఆధ్వర్యంలో 'ఆత్మనిర్భర భారత్', 'వికసిత్ భారత్' అంశాలపై చిత్రలేఖనం కార్యక్రమం అసెంబ్లీస్థాయిలోనిర్వహించాలి. 18.09.2025 %-% శక్తి కేంద్రాలు, మండల కేంద్రాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు నిర్వహించాలి. కార్యక్రమానికి ముందు, తర్వాత పరిసరాల ఫోటోలు, చిన్న వీడియోలు తీసి ప్రచారం చేయాలి. స్థానిక సెలబ్రెటీలు పాల్గొనాలనిఆహ్వానించాలి. 21.09.2025 %-% యువ మోర్చా ఆధ్వర్యంలో 'నమో మారథాన్' రాష్ట్ర స్థాయిలో 2%-%3 కి.మీ మేర నిర్వహించి, యువత, విద్యార్థులను భాగస్వామ్యం చేయాలి. 25.09.2025 బూత్ స్థాయిలో మొక్కలు నాటి, దీన్ దయాల్ జీకి నివాళులు అర్పించి, ప్రసంగకార్యక్రమాలునిర్వహించాలి. జిల్లా స్థాయిలో మేధావులతో సమావేశం ఏర్పాటు చేయాలి.డాక్యుమెంటరీ ప్రదర్శనలు ఏర్పాటు చేయాలి.ఖాదీ స్టాల్ ఏర్పాటు చేయాలి. 27.09.2025 ఎంపీ,ఎమ్మెల్యేలునియోజకవర్గాల్లో దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేసి, సన్మానకార్యక్రమాలునిర్వహించాలి. 28.09.2025 %-% పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవి భూషణ్, అర్జున అవార్డు పొందిన విశిష్ట వ్యక్తులకు హైదరాబాద్లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయాలి. 02.10.2025 మహాత్మా గాంధీకి, లాల్ బహాదూర్ శాస్త్రికి నివాళులు అర్పించి, ఖాదీ ఉత్పత్తుల కొనుగోలు కార్యక్రమాలు నిర్వహించాలి.ఈ కార్యక్రమాల ద్వారా సేవా భావంతో దేశాభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ దామనా రాజు జిల్లా కార్యవర్గ సభ్యులు తిమ్మన్న జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి తిమ్మప్ప దామా వెంకటేశు జంగం రాజశేఖర్ దర్శిల్లి వాసిరెడ్డి గోకారివిజయ్ గౌడు రఘుశివప్రసాద్ శివకుమార్ గౌడ్ నర్సింలు గౌడ్ ఈరన్న గౌడరామకృష్ణ తిరుమలేష్ జయన్న బలరాంశేషు, శివ కేశవ సత్యన్నా కమ్మరి దుబ్బన్న బెల్లం రవి కమ్మరి తిమ్మప్ప నరసింహులు వెంకటన్న లాజర్ చంద్రన్న నడ్డి తిమ్మన్న నడ్డి మల్దకల్ తుప్పల మల్దకల్ ఎర్నాకు నర్సింహులు తెలుగు సంజీవులు బిక్కు భీముడు నక్క తిమ్మప్ప ఉప్పరి రాము మ హేందర్ పి. తిరుమలేశు శ్రీని వాసులు తదితరులు పాల్గొన్నారు.





## భారీ వర్షాలకు ప్రజలు జాగ్రత్త ఉండాలి.

మర్రిగూడ మండల ఎస్సీ సెల్ టిడిపి అధ్యక్షులు పోలే మల్లయ్య: నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ మర్రిగూడ మండలంలో భారీ వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని టిడిపి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్యఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలలో నేటి నుండి ఐదు రోజుల వరకు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ సూచనల మేరకు ఇప్పటికే జిల్లాల్లో అధిక వర్షాల వలన కలిగిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అధిక వర్షపాతం కురిస్తే గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో చురుగ్గా వ్యవహరించి ముప్పుకు గురయ్యే ప్రాంతాలు అధికంగా ఓవర్ ఫ్లో,అయ్యే ప్రాజెక్టులు ,చెరువులు ప్రమాదకరంగా ప్రవహించే వాగులు, వంకలు, పాత ఇండ్లు భవనాలు ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తదితర అన్ని ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలని అధికారులకు వారుతెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని కోరారు. అదేవిధంగా, మండలాలలో, గ్రామాలలో ఉన్నటువంటి సిబ్బందుల ద్వారా ఎప్పటికప్పటికీ సమాచారం తెలుసుకోగలరని అధికారులకు సూచించారు.



## కొల్చారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి కొల్చారం సెప్టెంబర్ 11)పీహెచ్సీలోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్ ను పరిశీలించారు. ప్రతిరోజూ హాస్పిటల్ కు ఎంత మంది రోగులు వస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో మందుల స్టోర్ రూమ్ లో స్టాక్ వివరాలను తనిఖీ చేసి మందుల గడువు తేదీలను పరిశీలించారు. . ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి మరింతగా పరిశుభ్రంగా ఉంచాలని, స్క్రాప్ ను వెంటనే తొలగించుటకు చేయుటకు చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందించాలని తద్వారా ప్రజల్లో ప్రజా వైద్య సేవలపై నమ్మకం ఏర్పడుతుందని తెలిపారు. హాస్పిటల్ కు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై వివరించాలని సూచించారు. కలెక్టర్ , మెడికల్ ఆఫీసర్ వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.




## వనమహోత్సవంలో పాల్గొన్న కమిషనర్ జి వెంకట్ రామ్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ పురపాలక సంఘం నందు వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం రోజు (వడ్ల దాటి)ఊర చెరువు కట్టపై మొక్కలు నాటడం జరిగింది.ట్రినిటీ పాఠశాల విద్యార్థులు,మెప్మా విభాగం,ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.విద్యార్థులను ఉద్దేశించి కమిషనర్ ప్రతి పుట్టినరోజు న ఒక మొక్కనాటి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని సందేశం ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మేనేజర్ అంజయ్య ఆర్ఓ శ్రీధర్ రెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్ టి ఎం సి కవిత పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్ వార్డ్ ఆఫీసర్ కె రామ్ నారాయణ మూర్తి బిల్ కలెక్టర్ బాలరాజు, భాస్కర్, మెప్మా ఆర్ పి లు కాంట్రాక్టర్ శేఖర్ మొదలైన వారు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పాఠశాల యాజమాన్య కమిటీ ఏర్పాటు చేయాలి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ మల్కాజిగిరి మండలం పరిధిలోని మౌలాలీ లో బాలల హక్కుల పరిరక్షణ వేదిక మరియు తల్లుల సంఘం అధ్వర్యంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను రద్దు చేసి పాఠశాల యాజమాన్య కమిటీ ఏర్పాటు చెయాలి " బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లాకార్యదర్శి చింతల లక్ష్మి నారాయణ డిమాండ్ చేశారు. బాలలకు ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టం 2009 లోని సెలక్షన్ 21 మరియు 22 ద్వార తల్లిదండ్రులకు పాఠశాల నిర్వహణలో భాగస్వామ్యం కల్పించుటకు దేశంలోని ప్రతీ పాఠశాలలో పాఠశాల యాజమాన్య సంఘాన్ని ఏర్పరుచుటకు చట్టం రూపం ఇవ్వడం జరిగింది. ఇది తమ పిల్లల భవిష్యత్తు కోసం పాఠశాలల నిర్వహణ ,మౌలిక సదుపాయాలు,పాలనా ప్రక్రియలో పాల్గొని వాటిని సక్రమంగా నిర్వహించడం కోసం నిరంతరం ఉపాధ్యాయులతో ,స్థానిక సంస్థలతో మరియు ప్రభుత్వ అధికారులతో సంప్రదింపులు జరపడం తద్వారా దళిత, గిరిజన మరియు బడుగు బలహీన వర్గాల ప్రజలను పాలనలో భాగస్వాములను చేసేందుకు ఉద్దేశించినది. ప్రభుత్వపాఠశాలల్లో చదువుతున్న బాలల తల్లిదండ్రులే సభ్యులు మరియు అధ్యక్షులుగా ఉండండం ద్వార వారు ఈ కార్యక్రమం తమ కార్యక్రమంగా భావించి ఉత్సాహంతో పాల్గొన్నారు. తమ సమయాన్ని కేటాయించి బాలలందరినీ బడులలో చేర్చడం, బడిలో వారి నిలుపుదల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం, బడి పరిపాలన సక్రమంగా జరిగేటట్లు చూడడం జరిగింది. చాల పాఠశాల కమిటీలు తమ స్వంత ఖర్చులతో మరియు స్థానికంగా విరాళాలు సేకరించి మౌలిక సదుపాయాలు మెరుగు పరిచెందుకు కృషి చేశారు. ఈ కమిటీ గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నికలు నిర్వహించకుండ గత ప్రభుత్వం కాలయాపన చెస్తు వాటిని నీరుకార్చె ప్రయత్నం చేసింది. ప్రస్తుతం మీరు ఈ చట్టబద్ధ పాఠశాల యాజమాన్య కమిటి స్థానంలో పొదుపు ఐక్య సంఘాల అధ్యక్షులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అధ్యక్షులుగా పెట్టి మిగతా కమిటీ సభ్యులుగా పాఠశాల బాలల తల్లులను సభ్యులను చేయడం ద్వారా నిర్ణయాలలో తల్లిదండ్రుల పాత్ర నిర్వీర్యం అవుతుంది మరియు రాజ్యాంగం ద్వార తల్లిదండ్రులకు కల్పించిన హక్కును నిరాకరించడం మరియు చట్టాన్ని ఉల్లంఘించడమవుతుంది కాబట్టి చట్టం స్ఫూర్తికి విరుద్ధంగా మీరు ఏర్పాటు చేసిన "అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ల నిర్ణయాన్ని వెనక్కు తీసుకుని ఉచిత నిర్బంధవిద్యా హక్కు చట్టం 2009 లోని సెలక్షన్ 21 మరియు 22 ప్రకారం పాఠశాల యాజమాన్య కమిటీలకు ఎన్నికలు జరిపించి వాటిని పటిష్ట పరచగలరని డిమాండ్ చెస్తున్నాము ఈ కార్యక్రమంలో తల్లుల సంఘం మండల కన్వీనర్ ఎస్. రాధ బాలల హక్కుల పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ ఎస్ కె వాజిద్ అలి రామాంజనేయులు,చంద్రశేఖర్ పాతిమా,ఆసియా, ఎం వి ఫౌండేషన్ ఆర్గనైజర్ ఎ లావన్య మొదలగు వారు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించే శక్తుల కుట్రలను తిప్పి కొట్టాలి. బండారు రమేష్ :

సత్తుపల్లి న్యూస్ సెప్టెంబర్ 11. ప్రజా గొంతుకు న్యూస్ : వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నడిపిన పోరాట యోధులను అవమానపరిచే బిజెపి మతోన్మాద శక్తుల కుట్రలను ఎండగట్టాలని బండారు రమేష్ పిలుపునిచ్చారు.







తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం – ప్రాముఖ్యత అంశంపై సిపిఎం సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం సిద్ధారం గ్రామంలో సదస్సు పార్టీ మండల కార్యదర్శి జాజిరి జ్యోతి అధ్యక్షతన జరిగింది. బండారు రమేష్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని ప్రజా ఉద్యమాలలో సిపిఎం ముందుకు పోతున్నదని అన్నారు. నిజాం నిరంకుశ పాలనను ఎదిరించి రజాకారులకు ముచ్చె మటలు పట్టించి నీ భాంచన్ కాల్మొక్త దొర అనే బానిసత్వాన్ని ఎదిరించి తిరగబడిన గొప్ప పోరాటం అన్నారు. రైతాంగ సాయుధ పోరాటంలో 4,000 మంది అమరులైనారు. 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిన చరిత్ర ఎర్రజెండాదే అన్నారు. ఇలాంటి చరిత్రను వక్రీకరిస్తూ బిజెపి హిందువులకు ముస్లింలకు మధ్య జరిగిన చరిత్ర అంటూ పక్కదారి పట్టిస్తున్నారని సాయుధ పోరాట చరిత్ర గురించి మాట్లాడే అర్హత బీజేపీకి లేదని వారు అన్నారు. కాబట్టి తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను గ్రామ గ్రామాన జరపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, పార్టీ డివిజన్ కమిటీ సభ్యురాలు మిట్టపల్లి నాగమణి, మండల కమిటీ సభ్యులు య లగం రాములు, అయినంపూడి సరందరావు, యలగం కృష్ణ, కావూరి వెంకటేశ్వరరావు, ఆంగోతి చిట్టెమ్మ, బెజవాడ లక్ష్మీనారాయణ, రేసు లక్ష్మి, సీతామహాలక్ష్మి, రమాదేవి, మంగమ్మ, మురళి, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# టీజీపీస్సీ చైర్మన్ బుర్ర వెంకటేశం రాజీనామా చేయాలి.

## బి ఆర్ ఎస్ వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులుబడికలశ్రావణ్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా కేంద్రంలో గురువారం గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైనందున నైతిక బాధ్యత వహిస్తూ చైర్మన్ బుర్ర వెంకటేశం రాజీనామా చేయాలని నిరసన కార్యక్రమంలో బి ఆర్ ఎస్వి జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ నిరసన కార్యక్రమంలో మాట్లాడుతూ దీనికి నైతిక బాధ్యత వహిస్తూ టిజిఎస్పిసి చైర్మన్ బుర్ర వెంకటేశం రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామని అదేవిదంగా.అందరి అభ్యర్థులకు 28 కేంద్రాల్లో సెంటర్లు కేటాయించగా కోటి ఉమెన్స్ కాలేజీలో మహిళ అభ్యర్థులకి ప్రత్యేకంగా రెండు సెంటర్లలో 71 మంది ఎంపికయ్యారు మిగిలిన 26 సెంటర్లో 139 మంది ఎంపికయ్యారు ఇది ఎలా సాధ్యం..? అయన ప్రశ్నించారు...ముఖ్యంగా 563 ఉద్యోగాలలో కేవలం 9 శాతం మంది మాత్రమే తెలుగు మీడియం విద్యార్థులు ఉన్నట్లు టీజీపీఎస్సీ షీల్డ్ కవర్లో పేర్కొందని.ఇంగ్లీష్ లో 12,381 మంది పరీక్ష రాస్తే 508 మంది ఎంపికయ్యారు,తెలుగు లో 8,694 మంది పరీక్ష రాస్తే కేవలం 56 మంది మాత్రమే ఎంపికయ్యారు. దీనివల్ల తెలుగు మీడియం చదివిన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని అభ్యర్థులు రీ కౌంటింగ్ అప్లికేషన్ చేసుకుంటే వాళ్లకు మార్కులు తగ్గాయనినిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న పబ్లిక్ సర్వీస్ కమిషన్..రెండు హాల్టికెట్స్ గతంలో 2011 ఇచ్చినం అని గౌరవ హైకోర్ట్ కి తెలిపిన కమిషన్ ఆ రోజు సమాఖ్య రాష్ట్రంలో నాటి కమిషన్ చైర్మెన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్యాయం జరిగింది అని పోరాడినం ,ఇప్పుడున్న కమిషన్ అదే విధానాన్ని అనుసరించటం వల్ల గ్రూప్ 1 అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు ఈ కార్యక్రమంలో భారస విద్యార్థి విభాగం సీనియర్ నాయకులు అసంపెల్లి సంపత్, ఎండి ముస్తాఫా,బెల్లం అరుణ్,సీపల్లి సాగర్,బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు ఆడెపు అరుణ్,చెన్నూరు పట్టణ అధ్యక్షులు ఎండి నాయబ్,వేమనపల్లి మండల అధ్యక్షులు బుర్రి రమేష్ గౌడ్,దాసరి నవీన్, సిహెచ్ రమేష్,రామిడి లక్ష్మీ కాంత్,చంద్రకిరణ్, బాపు నాయక్,రాజు యాదవ్, చెన్నూరు ప్రసాద్,అజయ్, బి ఆర్ ఎస్వి కార్యకర్తలు పాల్గొన్నారు.








# పేదోడి ఇంట సన్న బియ్యం సంబురం

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుహఫీజ్ మొల్సబ్ సాబ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 11 )పేదోడి ఇంట సన్న బియ్యం అన్నం మాత్రమే కాదు పేదల నమ్మకం అని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మల్సాబ్ అన్నారు, ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని నిరుపేదలకు ఒక వరమని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తుందని అన్నారు, పేదలు కూడా సన్నబియ్యంతో పౌష్టిక ఆహారంతో జీవించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు కూడా సన్న బియ్యాన్ని ప్రతినెల లబ్ధిదారులకు అందజేస్తుందన్నారు.



# 17 లక్షలతో హెచ్ఎంటి నుండి నాచారం వరకు రోడ్డు పనులు త్వరలో ప్రారంభంబన్నాల గీత ప్రవీణ్

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి హైదరాబాద్, నాచారంబీచిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ హైకోర్టు కాలనీ నుండి నాచారం హెచ్ఎంటి కాలనీ వరకు ఉన్న మట్టి రోడ్డు బాగా పాడైపోయి పెద్ద పెద్ద గుంటల మయంగా మారిందని అటు బాట సార్లు మరియు టూవీలర్ల రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా మారిందని 25 కాలనీలా ప్రజలు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వెంటనే స్పందించిన కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో ఇరిగేషన్ అధికారులకు విజ్ఞప్తి చేసి మట్టి రోడ్లు ను బాగు చేయాల్సిందిగా కోరడం జరిగింది, వెంటనే స్పందించిన ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు సుమారు 17 లక్షల రూపాయల మంజూరు చేయడం దానికి సంబంధించిన ఇరిగేషన్ ఏఈ సుధీర్, కాంట్రాక్టర్ తో రోడ్డు పరిశీలన చేయడం జరిగింది. కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ఇరిగేషన్ ఏఈ సుధీర్ కి వీలైనంత తొందరలో రోడ్డు మరమ్మత్తులు పనులు చేపట్టి నూతన రోడ్డు ని వీలైనంత త్వరలో ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు . ఇంకా ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బాలకృష్ణ గౌడ్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, ఎండి గౌస్, ఎండి షఫీ, శ్యామ్ బంటి, తదితరులు పాల్గొన్నారు.



# పెద్ద హాస్పిటల్ లో,పేషెంట్లను నిర్లక్ష్యం చేస్తున్న వైద్య సిబ్బంది:

సత్తుపల్లి సెప్టెంబర్ 11 ప్రజా గొంతుక న్యూస్ :ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గ కేంద్రం లోని గవర్నమెంట్ హాస్పటల్ లో పేదరోగులకు ప్రభుత్వ వైద్యం సరిగ్గాఅందడం లేదు.సరైన వైద్యం అందకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రోగుల తరపు బంధువులు. సరైన వైద్యం అందించడం లేదని రోగుల బంధువులు డాక్టర్ లను నిలదీశారు.అంతేకాకుండా డాక్టర్ లకు తెలియకుండా బయట నుంచి. ల్యాబ్ వారు వచ్చి డాక్టర్ పంపించారని చెప్పి బ్లడ్ టెస్టులకు రోగులవద్ద నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. ఇది తెలిసినా వైద్య సిబ్బంది పట్టించుకోవట్లేదని పేషెంట్లు, పేషెంట్ల తరపు బంధువులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న కొంతమంది నర్సులు డబ్బులు అడుగుతున్నారని,రోగులను ఎవరూ పట్టించుకోవటం లేదని,చిన్న రోగమైనా పెద్ద రోగమైనా ఖమ్మం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నారు అని రోగుల తరపు బంధువులు ఆరోపిస్తున్నారు.అనారోగ్యంతో వైద్యశాలకు వస్తే డాక్టర్ లు, కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఆసుపత్రిలోనే ప్రాణాలు వదిలేసే పరిస్థితి ఏర్పడిందని, బాత్రూంలు కూడా శుభ్రం చేయించడం లేదని, ఆసుపత్రి ఆవరణలో చెత్తాచెదారం,వాడిన ఇంజక్షన్లు,సూదులు బయటనే పడేస్తున్నారని, ఆసుపత్రి ఆవరణలో పరిశుభ్రత పాటించడం లేదని , దుర్వాసన వల్ల ఆసుపత్రికి వచ్చే పేషెంట్లు ఇబ్బందులు పడుతున్నారు అని రోగుల తరపు బంధువులు ఆరోపిస్తున్నారు.పేదప్రజల వైద్యం కోసం ప్రభుత్వ ఖజానా నుంచి కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతూ ఉన్నా ఆచరణలో పేషెంట్ల పట్ల నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ వైద్య సిబ్బందిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రజలు కోరుతున్నారు.




# ఉచిత పశు వైద్య శిబిరం విజయవంతం

ప్రజాగొంతుక//హత్నూర సెప్టెంబర్ 11//హత్నూర మండలంలోని గోవిందరాజు పల్లి గ్రామంలో ఏషియన్ పెయింట్స్ దన్ ఫౌండేషన్ సంరక్షణ శాఖ వారి సంయుక్త ఆధ్వర్యంలో పాడి పశువులకు ఉచిత పశు వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించినట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ సంధ్యారాణి డాక్టర్ హేమలత తెలిపారు.ఈకార్యక్రమంలో 32 దూడలకు నట్టల నివారణ మందులు 27పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు ఐదు పశువులకు కృత్రిమ గర్భధారణ అలాగే సాధారణ చికిత్సలు చేయడం జరిగిందని తెలిపారు.ఈకార్యక్రమంలో మండల పశు వైద్యాధికారులు డాక్టర్ సంధ్యారాణి.డాక్టర్ హేమలత.ఎల్ఎస్ఏ రాజమల్లయ్య.సిబ్బంది రాజిరెడ్డి.దన్ ఫౌండేషన్ సభ్యులు సాయిశంకర్.సిద్దు. శేఖర్.తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం12 సెప్టెంబర్ 2025

# మధిర మండల విద్యాశాఖ అధికారి కి ఘన సన్మానం



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర కాంప్లెక్స్ మీటింగులో మహిళా ఉపాధ్యాయునీయులు మరియు ఉపాధ్యాయులు అందరి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ కు ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో లింగంపల్లి అప్పారావు పిల్లి నరసింహారావు ఎం శ్రీనివాస్ గుల్జార్ లలిత కుమారి రాణి సునీత అఫ్రోజ్ షాహిదా తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుని

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 11:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కీర్తిశేషులు దయ్యాల రాజు అకాల మరణ వార్త విని తీవ్ర దిగ్భ్రాంతికి లోనైనా సబితా ఇంద్రారెడ్డి భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా హుటా హుటిన కొత్తూరు గ్రామం చేరుకొని లిరాజు మృతదేహంపై పూలమాలవేసి సంతాపం తెలిపిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి వారి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ రాజు లేని లోటు ఎవ్వరు తీర్చలేనిదని చెప్పి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.. వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు..



# రైతులతో కలిసి ఎమ్మెల్యే సునీతా రెడ్డి ధర్నా రాస్తా రోకో..

రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదు ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే సునీతా రెడ్డి అన్నారు.గురువారం కౌడిపల్లి మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద రైతులు చేపట్టిన ధర్నా రాస్తారోకో కార్యక్రమానికి ఆమె మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌడిపల్లి సబ్టేషన్ నుండి 50యంవిఏ బూస్టర్ ను అక్రమంగా సదాశివపేటకు తరలించడంపై విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.విద్యుత్ అధికారుల తీరువల్ల కౌడిపల్లి,కూల్చారం,చిలిపిచేడ్ మండలాల్లో లోవోల్టజి విద్యుత్ సమస్యతో పంటలు ఎండిపోతున్నాయని,తక్షణమే వేరే ప్రాంతానికి తరలించిన బూస్టర్ పదిరోజుల్లో యధావిధిగా అమర్చాలని ఆమె అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.లేనియెడల మరొకసారి పెద్ద ఎత్తున ధర్నా రాస్తా రోకో చేపట్టాల్సి వస్తుందని విద్యుత్ అధికారుల ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్,మాజీ జెడ్పీటీసీ కవిత అమర్ సింగ్ ,మాజీ ఎం పి పి రాజు,వైస్ ఏం పి పి నవీన్ గుప్తా,దుర్గా రెడ్డి సంజీవ్ ,మహిపాల్ రెడ్డి ,పాల్గొన్నారు.ధర్నాలో కౌడిపల్లి,కూల్చారం, చిలిపిచేడ్ మండలాలకు చెందిన బిఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే ఇక అంతే

గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 11 ప్రజా గొంతుక న్యూస్ గొల్లపల్లి మండల పోలీసులు గురువారం గొల్లపల్లి మరియు రాపల్లి రోడ్డు సమీపంలో గల రోడ్డు వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనం నడిపే వారిని పట్టుకుని ఫైన్ వేయడం జరుగుతుందని పోలీసులు తెలిపారు. ఎన్నిసార్లు పట్టుకున్న తాగి వాహనాన్ని నడపడం మాత్రం ఆపడం లేదని పేర్కొన్నారు. అలాగే హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని రాపల్లి మరియు వివిధ గ్రామాలకు వెళ్లే వాహనాలను తనిఖీ చేశారు. మద్యం సేవించి వాహనం నడిపితే తగిన చర్యలు తీసుకుంటామని కానిస్టేబుల్ వెంకన్న శ్రీనివాస్ తెలిపారు.




# విశ్రాంత బొగ్గు పెన్షన్ దారుల సమస్యలపై 15న కలకత్తా కోల్ ఇండియా కార్యాలయం ముందు ధర్నా ను జయప్రదం చేయండి.

సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గజల్లీ వెంకటయ్య ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా కేంద్రం డే కేర్ సెంటర్ లో గురువారం జరిగిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశం గజెల్లి వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కోల్ ఇండియా సింగరేణి విశ్రాంత బొగ్గు ఉద్యోగులు ఎదుర్కొనే సమస్యలను వెంటనే పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను, కోల్ ఇండియా సింగరేణి యాజమాన్యాలను డిమాండ్ చేస్తూ తీర్మానాలాను చేయడం జరిగింది. గత 27 సంవత్సరాలుగా పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్ ను కరువుభత్యం తో కూడిన 50 శాతం పెన్షన్ పెంచాలి. కనీస పెన్షన్ 15 వేలుగా చెల్లించాలి. అధికారులకు మాదిరిగానే 2017 నుండి 20 లక్షల గ్రాడ్యుటీ చెల్లించాలి అధికారులకు మాదిరిగానే విశ్రాంత ఉద్యోగులకు కూడా 25 లక్షల వరకు వైద్య సౌకర్యాలు కల్పించాలి.ఏరియా హాస్పిటల్ లలో ఉచితంగానే బొగ్గు ఉద్యోగులకు వైద్య సౌకర్యాలు కల్పించాలి, బీపీ , షుగర్ మాత్రలు అందుబాటులో ఉంచాలి.అర్హులు అయినా విశ్రాంత ఉద్యోగులకు ఆసరా పెన్షన్, వైట్ రేషన్ కార్డు మరియు ఇందిరమ్మ ఇళ్లు లేదా 200 గజాల కాలి స్థలం ఇవ్వాలి60 సంవత్సరాలు పై బడిన బొగ్గు పెన్షన్ దారులకు , వయో వృద్ధులకు రైల్వే ట్రైన్ లలో ,ఆర్టీసీ బసుల్లో గతం లో మాదిరిగానే రాయితీ లు కల్పించాలి. తెలంగాణ ముద్దు బిడ్డ సికింద్రాబాద్ ఎంపీ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి వర్యులు కిషన్ రెడ్డి విశ్రాంత బొగ్గు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని తీర్మానం చేసినారు. ఈ నెల 15 న కోల్ ఇండియా సింగరేణి ఏరియా లలో విశ్రాంత బొగ్గు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సింగరేణి వ్యాప్తంగా నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమాలు చేయాలని తీర్మానించడమైనది.. సింగరేణి లో మారుపేర్లు సరి చేయాలని తీర్మానించినారు.ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు రాళ్ళబండి రాజన్న , అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పూదారి నర్సయ్య , సలహాదారులు మహేందర్ రాజు , పి పోశయ్య , సింగరేణి అల్ రిటైర్మెంట్ ఎంప్లాయిస్ గోదావరిఖని అధ్యక్షుడు గౌతమ్ శంకరయ్య , ప్రధాన కార్యదర్శి పట్నం సత్తయ్య , రంగిశెట్టి వెంకన్న , మొహమ్మద్ రఫీ , మందమర్రి అధ్యక్షులు ఆర్ కొమరయ్య , ఉపాధ్యక్షులు రామ్ రావేందర్ భవాని , నాయకులు రమేష్ , ఎల్లబోని గంగయ్య గద్దెరగాడి, మేకల రామయ్య శ్రీరాంపూర్ , రాజన్న గౌడ్ , విఘ్నేష్ , కె అంజన్న , పి జగ్గారావు , కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# డ్రగ్స్ గంజాయి మత్తు పానీయాల నియంత్రణలో ప్రభుత్వం విఫలం.

పి వై ఎల్ రాష్ట్ర కమిటి. ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నేడు హైదరాబాద్ ,విద్యానగర్ లోని మార్క్స్ భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎన్ వి రాకేష్ పెద్దింటి రామకృష్ణ లు మాట్లాడుతూ రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి విక్రయాలు విచ్చలవిడిగా పెరిగిపోయాయి. పట్టణ ప్రాంతలోనే కాదు గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల చేరువ వరకు వెళ్లాయంటే యువత విద్యార్థిలు పెద్ద ఎత్తున బలవుతున్నారని అర్థం చేసుకోవచ్చు.వీటి నియంత్రణకై ప్రభుత్వాలు బాధ్యతగా పనిచేయడం లేదనేది వాస్తవం.పట్టణ శివారులోని చర్లపల్లిలో 12 వేల కోట్ల విలువగల డ్రగ్స్ తయారీ కేంద్రం బయటపడడం విస్మయానికి గురిచేసింది. ఇది ప్రభుత్వం నిర్లక్ష్యానికి సాక్ష్యం. ఇంటలిజెన్స్ పోలీసులు ఆబ్కరీ శాఖ, ఉన్నత అధికారుల కళ్లుగప్పి వేళ్లకోట్ల డ్రగ్స్ వ్యాపార సామ్రాజ్యాన్ని నడిపిస్తున్న కనీస వాళ్ళపై ఏమాత్రం విచారణ చేయకుండా వదిలేశారు. అంటే డ్రగ్స్ మాఫియాకి లేదా పాలకవర్గాలకు ఉన్నత అధికారులకు ఏమైనా సంబంధాలు ఉన్నాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. యువత భవిష్యత్తుని కాపాల్సిన పాలకవర్గాలు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించకుండా బీరు బ్రాందీ వైన్ షాపులకు పర్మిషన్ ఇస్తూ వ్యాపారులకు మేలు చేసి యువతకు నష్టం చేసే ప్రకియను ప్రభుత్వం చేస్తున్నది. దిన్ని ప్రగతిశీలయువజన సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. అందుకని రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ గంజాయి మత్తు పానీయాల నిర్మూలనకై యువత ,విద్యార్థులు అవగాహన కల్పించాలీ. వాటి సరఫరా చేస్తున్న మూటలపై కఠిన చర్యలు తీసుకోవాలి. వాటి నియంత్రణకై ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు ఏర్పాటు చేసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. అదే విధంగా పదేళ్ల కెసిఆర్ పాలనలో ఏదైతే నిరుద్యోగ సమస్య వెంటాడిందో నేటికీ అదే సమస్యతో యువతీ యువకులు నిరుద్యోగులుగా మిగిలిపోయారు. లక్షలు పెట్టి చదివి హొటలలో పనిచేసి చాలీచాలని వేతనాలు తీసుకుంటూ అనేక ఇబ్బందులు పడుతున్న వాళ్లకు కనీసమైన నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడం ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం నిరుద్యోగ యువతను పట్టించుకోకపోవడం దుర్మార్గం.40 ఏళ్ల వయసున్న యువకులు ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడుతుంటే ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం మొద్దు నిద్ర విడటం లేదు. పైగా గ్రూప్ - 1 పరీక్ష మళ్ళీ నిర్వహించాలని కోర్టు మొటికాయలు వేయడమంటే ప్రభుత్వం పరీక్షల నిర్వహణలో కూడా లోపాలు ఉన్నావనేది స్పష్టంగా అర్థం అవుతున్నది. అందుకని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ గంజాయి మత్తు పానీయాలను నియంత్రించాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఉద్యగాలు రాలేదని ఉపాధి లేదని యువకులు మానసిక క్షోభకు గురై డ్రగ్స్ గంజాయిలకు అలవాటుపడి అనేక అఘహిత్యలకు పాల్పడటం కూడా జరగొచ్చు. కావున ఉపాధి అవకాశాలు కల్పిస్తే డ్రగ్స్ గంజాయికి యువత దూరమై, ఉపాధి కోసం ఉద్యోగ అవకాశాల కోసం ప్రయత్నం చేస్తారు.యువత భవిష్యత్తుని పాడుచేస్తున్న డ్రగ్స్ గంజాయి నిర్మూలన చెయ్యాలినిరుద్యోగ యువతకు ఉద్యోగ - ఉపాధి అవకాశాలు కల్పించాలి.లేని యడల ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వానికీ హెచ్చరిక చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు భారత్ రవికుమార్, సహాయ కార్యదర్శులు కృష్ణ రామకృష్ణ, కోశాధికారి నవీన్ రాష్ట్ర నాయకులు ప్రేమ్ సింగ్ కొల్లూరు భీమేష్, కరుణాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.




# 13న జాతీయ లోక్ అదాలత్ రాజీ పడితే ఇద్దరు గెలుచినట్టే సత్వర న్యాయం జరుగుతుంది.

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్ ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా గురువారం ఈనెల 13న జాతీయ లోక్ అదోలత్ అందరూ వినియోగించుకోవాలని రాజీమార్గం రాజమార్గమని, కక్షలు, కార్పణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పత్రికా ప్రకటనను విడుదల చేశారు. జాతీయ లోక్ అదాలత్ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గ మని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను లను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.






# యు ఎస్ ఏ కుటుంబ సభ్యులు నలుగురు నిరుపేద కుటుంబీకులకు ఒక నెల నిత్యవసర సరుకులు పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ గురువారం సూపర్ బజార్ సెంటర్ లో గోదావరిఖని వాస్తవ్యులు మీసాల సతీష్ కుమార్ వారి భార్య ఆశ్లేష తల్లి జ్యోతి యూఎస్ఏ లో ఉండే వారి సోదరుడు మిత్రులు మీసాల కళ్యాణ్ కుమార్. సత్య వెంకట్ కేసవరపు సంతోష్ రెడ్డి నిమ్మల హర్ష రెడ్డి యాలంగిరి రోహిత్ రెడ్డి మేడిపల్లి వారి సహకారంతో గత ఆరు నెలలుగా నిరుపేదలకు నిత్యవసర వస్తువులు ఇవ్వడం జరుగుతుంది అందులో భాగంగా నలుగురు పేదలకు నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు ఇవ్వడం జరిగింది గంధం బాబురావు కోల శ్రీనివాస్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రామిడి కుమార్ దండు సమ్మయ్య మాతంగి రాజయ్య ఆర్నె లింగయ్య కాసర్ల మహేందర్ బత్తుల నరేష్ మారెపల్లి నరేష్ వేల్పుల రామచందర్ జక్కన బోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ వైద్యం వైపు గ్రామీణ ప్రజలు









ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం ,జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఏజెన్సీ వైద్యానికి మంచిరోజులు వచ్చాయి.రెండేళ్ల క్రితం వరకు మందులు దొరకటమే గగణమనుకునే పరిస్థితి నుండి నేడు ఆదునిక ఆసుపత్రితో పాటు అన్ని అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో రోగుల దృష్టి ప్రభుత్వ వైద్యంపై మరలింది.మండల కేంద్రమైన చర్లలోని ప్రాదమిక ఆరోగ్య కేంద్రం కొయ్యూరు కు తరలివెల్లిన నేపథ్యంలో అప్పట్లో చర్ల వాసులకు ప్రభుత్వ వైద్యం కరువయింది.అనేక ఆందోళనల ఫలితంగా గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రంను మంజూరు చేసింది.అప్పటి భద్రాద్రి జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్,జిల్లా ఆసుపత్రుల సమన్వయ అదికారి డాక్టర్ రవిబాబుల కృషి మరువలేనిది.ముందుగా ఇద్దరు దంత వైద్యులు,ముగ్గురు సిబ్బందిని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి డిప్యుటేషన్ పై పంపి ఆసుపత్రిని ప్రారంబింపచేసారు. కోటిన్నర వ్యయంతో భవన నిర్మాణం పూర్తిచేసారు.అనంతరం ప్రస్తుత జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ సైతం చర్ల ఆసుపత్రిపై ప్రత్యేక దృష్టి సారించారు.క్రమంగా ఆసుపత్రిలో పలు ఆదునిక సౌకర్యాలు కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు.జిల్లా ఆసుపత్రుల సమన్వయ అదికారి డాక్టర్ రవిబాబు చొరవతో ప్రస్తుతం వైద్యశాలలో ఇద్దరు ఎం.బి.బి.ఎస్,ఇద్దరు దంత వైద్యులతో పాటు సుమారు 20 మంది సిబ్బంది వైద్యసేవలను అందచేస్తున్నారు.వీరికి తోడు ప్రస్తుతం వైద్యశాలలో గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రావణిని నియమించారు.దీంతో ప్రభుత్వ వైద్యం మరింత బలోపేతం కానున్నది. నిన్నటి వరకు మహిళలు గైనిక్ సమస్యల కొరకు భద్రాచలంలోని ప్రైవేటు వైద్యులపై ఆదారపడేవారు. ఇకపై మహిళలు స్థానికంగా గైనకాలజిస్ట్ వైద్య సేవలను పొందనున్నారు.దీంతో ఇకపై మహిళలకు కష్టాలు తప్పినట్లే. మరో వైపు ఒకటి రెండు రోజులలో వైద్యశాలలో చిన్నపిల్లల వైద్యులు, మత్తు వైద్యులను నియమించేందుకు అధికారులు నోటిఫికేషన్ జారీ చేసారు.వీరి నియామకం పూర్తయితే మండల వాసులకు వైద్య కష్టాలు దాదాపు తీరినట్లే.ఇప్పటికే కలెక్టర్, డిసిహెచ్ ల చొరవతో వైద్యశాలలో డెంటల్ చైర్, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ధియేటర్,డయాలసిస్ సెంటర్, ప్లేట్ లెట్స్ కౌంట్ మిషన్,ఆక్సిజన్ సౌకర్యంలతో పాటు అన్ని రకాల రక్తపరీక్షలను నిర్వహిస్తున్నారు.మార్చురీ మృతదేహాలను భద్రపరిచేందుకు ఆదునిక ఫ్రీజర్లను ఏర్పాటు చేసారు.మరోవైపు డాక్టర్ బూరుగడ్డ సాయివర్దన్ నేతృత్వంలో వైద్యులు, సిబ్బంది కష్టించి పనిచేస్తుండటంతో వైద్యశాలకు మంచి పేరుప్రతిష్టలు వచ్చాయి.దీంతో రోగులు వైద్యశాలకు క్యూకడుతున్నారు.రోజుకు 250 నుండి 300 వరకు రోగులు వచ్చి సేవలను పొందుతున్నారు. వైద్యులు, సిబ్బంది కూడా విసుకు చెందకుండా సేవలనందిస్తుండంతో రోగుల ప్రశంసలు అందుకుంటుంన్నారు.దీనికితోడు రోగులకు మూడు పూటలా రుచికరమైన భోజనం అందచేస్తున్నారు.ప్రభుత్వ వైద్యం దెబ్బకు ఎన్నడూ లేని విదంగా ఆర్.ఎం.పి వైద్యశాలలు వెలవెల పోతున్నాయి.ఏజెన్సీ వైద్యంపై ప్రత్యేక శ్రద్ధకనపరిచి అర్హతగల వైద్యుల నియామకంతో పాటు ఆధునిక వసతులను కల్పిస్తూ ప్రజలు ప్రభుత్వ వైద్యంపై మరలేలా చేసి రోగులకు వేలాది రూపాయ ఆదా అయ్యేలా చేస్తున్న కలెక్టర్, డి.సి.హెచ్ లకు మండల ప్రజలు ప్రశంసిస్తున్నారు.



## కార్మికుల మహాసభలో మాట్లాడుతున్న సిఐటియు బుడ్డీరపు శ్రీనివాస్

కందుకూర్ మండల కేంద్రంలో కార్మికుల మహాసభ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 11:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో.. సిఐటియు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్ మాట్లాడుతూ....మధ్యాహ్న భోజన కార్మికుల మహాసభ కే ప్రభావతి అధ్యక్షతన కందుకూర్ లో జరిగింది .ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిఐటియు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులు తీసుకొచ్చి స్కూలు పిల్లలకు తల్లి పాత్ర పోషిస్తూ భోజనాలు వండి పెడుతున్న కార్మికులకు ఇప్పటికీ బిల్లులు రాక నాన్న ఇబ్బందులు పడుతున్నారు 9వ తరగతి నుండి పదో తరగతి వరకు సంవత్సర నుండి బిల్లులు రాలేదు . ఇప్పటి ధరలకు అనుకూలంగా ధర కట్టివ్వాలి తప్ప ఎప్పుడు ఇష్టమెంటేషన్ ప్రకారంగా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఐదు రూపాయల గుడ్డు ఉంటే. ఈరోజు బయట కొనుగోలు చేస్తే ఏడు రూపాయలు గుడ్డు ధర ఉన్నదని అన్నారు అయినా ఒకటో తరగతి నుండి ఎనిమిదవ తరగతి వరకు గుడ్డు బిల్లులు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారు కార్మికులని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనము రెండు వేల రూపాయలు ఇస్తున్నామని చెబుతూ ఇప్పటికీ ఆరు నెలల నుండి వేతనం రాలేదని అన్నారు. కొత్తగా పిల్లలకు రాగు జావా పెట్టమని ప్రభుత్వం చెబుతుంది కానీ ఒక పిల్లవాడికి 25 రూపాయలు కట్టిస్తామని చెబుతుంది మహాసభ డిమాండ్ గా ఒక రూపాయి ఇవ్వాలని మహాసభ నిర్ణయించింది ఈనెల 15వ తారీకు లోపు పెండింగ్ బిల్లులు ఇవ్వకపోతే 16 17 కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాలు చేస్తామని మా సభ నిర్ణయించింది. మహాసభలో భాగంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షురాలుగా కే ప్రభావతి ప్రధాన కార్యదర్శిగా. కే శ్రీనివాస్ ఉపాధ్యక్షురాలుగా జి అశ్విని కోశాధికారిగా బాలమని ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఎంఈఓని కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు శేఖర్ మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు సిఐటియు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్

## అటవీ అమరవీరుల దినోత్సవ కార్యక్రమం లోపాల్గొన్న డాక్టర్ : ఎమ్మెల్యే రాఘమై దయానంద్ :







సత్తుపల్లి సెప్టెంబర్ 11, ప్రజా గొంతుక న్యూస్ :సత్తుపల్లి పట్టణం లో, అటవీ అమరవీరుల దినోత్సవ కార్యక్రమం లోపాల్గొన్న,సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్,ఏసీపీ రఘు. అటవీ శాఖ కార్యాలయం లో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అటవీ శాఖ. ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా, అమరులు ఇనా అటవీ శాఖ ఉద్యోగులకు అటవీ అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించిన, ఎమ్మెల్యే రాగమయి. మట్టా దయానంద్ అడవి గొప్ప తనం, అటవీ శాఖ అధికారులు బాధ్యత యూత ఉద్యోగం, మొక్కలు పెంపకం, గిరిజనలుతో అటవీ శాఖ అధికారులు అనుసరించాలిసిన పద్ధతులు, అటవీ ని దోచుకొనే వారి పై కఠిన చర్యలు గురించి ఈ కార్యక్రమం లో అటవీ అధికారులకు తెలియజేసినారు. అటవీ అమరవీరుల కు మౌనం పాటించిన అనంతరం అటవీ అధికారులకు అటవీ శాఖ ఆధ్వర్యంలో, రైన్ కోట్, టార్చ్ లైట్, వాటర్ బాటిల్ అందించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ రఘు,ఏ యం సి, చైర్మన్ దోమ ఆనంద్ బాబు,ఎఫ్ డి ఓ. మంజుల,ఎఫ్ ఆర్ ఓ స్నేహలత, ఎఫ్ ఆర్ ఓ, ఉమా, డి ఆర్ ఓ. పిచ్చేశ్వరరావు, డి ఆర్ ఓ, రామ్ సింగ్, డి ఆర్ ఓ శ్రీను, ఎఫ్ ఎస్ ఓ. నాగరాజు, ఎఫ్ ఎస్ ఓ అరుణ్, ఎఫ్ ఎస్ ఓ నరసింహా రావు, ఏ ఎల్ ఎల్, బీట్ ఆఫీసర్స్, ఏ ఎల్ ఎల్, బీట్ క్యాంప్ ఆఫీసర్స్, ప్రైవేట్ వాచ్ మెన్ మరియు సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి,మాజీ కౌన్సిలర్స్ నాగుల్ మీరా, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహా రావు,కమల్ పాషా, చల్లగుళ్ల కృష్ణయ్య, పింగిలి సామెలు, గఫార్, భాస్కర్,, సత్తుపల్లి పట్టణ,మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## అటవీ అమరవీరులకు జోహార్లు... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం అటవీ అమరవీరులకు జోహార్లు తెలుపుతూ నివాళులు అర్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బంది జోహార్లు అర్పిస్తూ అటవీ అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు అధికారులంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం అటవి శాఖ సిబ్బంది చేపట్టిన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు.అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.










## కుల్కచర్ల మండలంలో యూరియా కొరత లేదు


కేంద్రం యూరియా రవాణా సప్లై చేయడంలో జాప్యం చేస్తుంది.మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలో యూరియా కొరుత లేదని మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్, డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల పక్షపాతి అని తెలిపారు.ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న రాద్ధాంతం ఇప్పటివరకు 670 క్వింటాళ్లు మండలానికి సప్లై చేశాము అని సూచించారు. ముఖ్యంగాకేంద్రం యూరియా రవాణా సప్లై చేయడంలో జాప్యం చేస్తుందని పేర్కొన్నారు.స్థానిక శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి రేపు 200 కింటాళ్లు మండలానికి యూరియా వచ్చే విధంగా ప్రయత్నం చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ గోపాల్ నాయక్,బీసీ సెల్ అధ్యక్షులు మహేష్,చౌడాపూర్ ఎస్ టి సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

## ఇ సైన్ స్కానింగ్ విధానం రద్దు చేయాలి



రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్.ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఈ సైన్ స్కానింగ్ విధానాన్ని రద్దుచేసి పాత పద్ధతిని కొనసాగించాలని సూర్యాపేట రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు, పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సూర్యాపేట జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడారు. గత పది రోజులుగా రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రభుత్వం ఈ సైన్ స్కానింగ్ విధానం తీసుకురావడం వల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పది నిమిషాల్లో పూర్తయ్యేది గంటన్నర పైగా సమయం వృధా అవుతుందని అన్నారు. ప్రభుత్వం తలా తోక లేని విధానాలు తీసుకోవడం వల్ల రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ప్రజలు సర్వర్ ప్రాబ్లం ఈ కేవైసీ స్కానింగ్ ప్రాబ్లం తో గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తుందని వాపోయారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నా రియల్ ఎస్టేట్ రంగం ప్రభుత్వ విధానాలతో ఇబ్బందులు ఎదుర్కొంటుందని అన్నారు. ప్రభుత్వ నిర్ణయాలతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలు అవుతుందని విమర్శించారు. గతంలో పదివేల రూపాయలు చెల్లించిన వారికి ఎల్ఆర్ఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలు శిథిలావస్థలో ఉన్నాయని వాటికి కొత్త భవనాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఏర్పడుతున్న సర్వర్ ప్రాబ్లం నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పాటి అంజయ్య గౌడ్, రాపర్తి వెంకన్న గౌడ్, సరగండ్ల కోటేష్, గుమ్మడవెల్లి శీను, మధు, మహేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## సారూ..యూరియా సరఫరా చేయండి



యూరియా కొరత తీర్చాలంటూ కుల్కచర్ల ప్రధాన చౌరస్తాలో పరిగి పరిరక్షణ సమితి మరియు రైతుల ఆందోళన. స్థానిక ఎస్సై జోక్యం చేసుకొని వ్యవసాయ అధికారులతో మాట్లాడి అదనంగా యూరియా లారీ వచ్చే విధంగా హామీ ఇవ్వడంతొ నిరసన విరమింప చేసిన రైతులు.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో యూరియా కోసం కరిగి పరిరక్షణ సమితి మరియు రైతుల ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనాపూర్ రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ గంటల తరబడి లైన్లో నిలబడ్డ యూరియా దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కుల్కచర్ల ప్రధాన కూడలి వద్ద యూరియా కావాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.సరైన సమయంలో పంటకు యూరియా అందకపోతే దిగుబడి రాదని తెలిపారు.పంటకు పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయం పై స్థానిక ఎస్సై.రమేష్ పోలీసులు జోక్యం చేసుకొని రైతుల ఆందోళనను సర్దుమనిగించే ప్రయత్నం చేయగా,ఓ రైతు ఎస్ఐ కాళ్లపై పడి యూరియా ఇప్పించాలని కన్నీరు పెట్టుకున్నాడు.రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాదె మైపాల్,జెట్టిగాళ్ల వెంకటయ్య, బీఎస్పీ నాయకులు వెంకట్,శ్రీశైలం, భాస్కర్,నరసింహులు,శ్రీనివాస్, తదితర రైతులు పాల్గొన్నారు.

8

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

శుక్రవారం 12 సెప్టెంబర్ 2025

# విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి...

## మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం మంథని ప్రాంతంలో విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి చేస్తామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.గురువారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి మంథని మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించారు. మంథని మున్సిపాలిటీలో 80 లక్షల రూపాయలతో నిర్మించనున్న నూతన ట్రాన్స్ ఫార్మర్ రిపేర్ సెంటర్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. పట్టణంలో ఎంపిపిఎస్ బాలికల పాఠశాల లో టీచ్ ఫర్ చేంజ్ (మంచు లక్ష్మి ఫౌండేషన్) ఆధ్వర్యంలో డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పేదలకు నాణ్యమైన విద్య అందాలని స్వచ్ఛంద సంస్థ టీచ్ ఫర్ చేంజ్ ద్వారా సేవలు అందిస్తున్న మంచు లక్ష్మి, ఇతర ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.విద్య, వైద్య రంగాలలో స్పష్టమైన మార్పు తీసుకుని రావాలని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మంథని నియోజకవర్గ పరిధిలో 6 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన టీచ్ ఫర్ చేంజ్ సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుతో పాటు పిల్లల వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో టీచ్ ఫర్ చేంజ్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. సమాజంలో మంచి జర జరగాలని నిస్వార్థంగా కృషి చేస్తున్న మంచు లక్ష్మి కి అభినందనలు తెలిపారు. విద్యా రంగంలో అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు తమ సహకారం అందించడం సంతోషకరమని అన్నారు. విద్యతో విజ్ఞానం వస్తుందని, బాగా చదువుకున్న తర్వాత నాయకులుగా ఎదగడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. మంథని నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతులు ఏర్పటు చేస్తూ పిల్లలకు మెరుగైన బోధన అందించేందుకు సహకారం అందిస్తున్న టీచ్ ఫర్ చేంజ్ సంస్థ స్థాపకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు డిజిటల్ తరగతులను, మూడు సంవత్సరాల వరకు టీచ్ ఫర్ చేంజ్ సంస్థ అందించే కరి కులం ను సద్వినియోగం చేసుకుంటూ పిల్లల్లో మంచి మార్పు తీసుకుని రావాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, అవసరమైన పాఠశాలల్లో ప్రహరీ గోడ, అదనపు తరగతులు, టాయిలెట్స్ అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టామని అన్నారు. టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ప్రతినిధులు ప్రముఖ నటులు మంచు లక్ష్మి మాట్లాడుతూ, మంథని లో 6 తరగతి గదులను డిజిటలైజ్ చేయడం జరిగిందని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో మొత్తం మా సంస్థ ద్వారా 51 తరగతి గదులలో డిజిటల్ సౌకర్యాలు కల్పించామని అన్నారు. తమ కుటుంబ నేపథ్యం విద్య రంగం నుంచి వచ్చిందని, తమ తాతగారు హెడ్ మాస్టర్ గా పని చేసేవారని తెలిపారు. మంచి నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికి అందాలనే లక్ష్యంతో టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పిల్లలు మంచి నాయకత్వ లక్షణాలు, జీవితంలో ఒక మంచి లక్ష్యం కలిగి ఉండాలని అన్నారు. పిల్లలు అందరూ డాక్టర్లు, ఇంజనీర్ కలెక్టర్ వంటి పెద్ద స్థాయికి చేరుకోవాలని అన్నారు. మా సంస్థ సహకారంతో ఇక్కడి పాఠశాలల్లో మంచి మార్పులు వస్తే మరిన్ని పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు ముందుకు వస్తామని అన్నారు. అనంతరం మంత్రి తన క్యాంపు కార్యాలయంలో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్స్ , మంథని రామగిరి కమాన్ పూర్ మండలంలో ఎంపికైన 205 లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇందిరమ్మ లబ్దిదారులు త్వరగా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించుకోవాలని, ప్రతి సోమవారం లబ్దిదారులకు ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు జమ చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, మంథని మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వెంకన్న,ఆర్.డి.ఓ. సురేష్, సహకార సంఘ అధ్యక్షులు శ్రీనివాస్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.








## ఉత్తమ అధ్యాపక ఉపాధ్యాయులకు ఘన సన్మానం.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:11:: మద్దూరు న్యూస్::జిల్లాలో మరియు మండలాల్లో ఉత్తమ ఆంగ్ల అధ్యాపక ఉపాధ్యాయులుగా అవార్డులు పొందినటువంటి ఉపాధ్యాయులకు, సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, రేబర్తి గ్రామ ఉన్నత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ లో, గురువారం నాడు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఘన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఇట్టి కార్యక్రమంలో రేబర్తి గ్రామ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బాకీ చంద్రబాబు అధ్యక్షత వహించగా, ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ మద్దూరు మరియు చేర్యాల బాధ్యులు వెంకట నరసయ్య, శ్రీనివాస్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు కలిసి, జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన శ్రీ అందే విజయ్ కుమార్, మరియు మండలంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన లక్ష్మీనరసయ్య, మరియు నాగరాణి అదేవిధంగా సీనియర్ ఆంగ్ల ఉపాధ్యాయుడు సురేష్ మరియు రిసోర్స్ పర్సన్ రామకృష్ణ లకు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు చంద్రబాను మాట్లాడుతూ, విద్యార్థులకు చేసిన సేవకు గాను జిల్లా అధికార యంత్రాంగం వారి యొక్క సేవలను గుర్తించి ఉత్తమ ఆంగ్ల అధ్యాపక ఉపాధ్యాయులుగా ఎన్నుకున్నందున వారు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఉన్నతమైనటువంటి స్థాయికి ఎదిగి గొప్ప గొప్ప పదవులను మరియు అవార్డులను అందుకోవాలని ఆశాభవాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు. వారి యొక్క బోధన చేత విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరుకునే విధంగా సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మరియు చేర్యాల మండలాల ఆంగ్ల ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీనివాసరెడ్డి, పద్మ, మల్లేశం, నర్సింలు, శ్రీకాంత్, నరహరి, కనకయ్య, రాములు, వెంకటేశ్వర్లు, ప్రసాద్, యాదగిరి, సౌజన్య, వేదవతి, రవీందర్, కవిత, శ్రీనివాస్, లింగారెడ్డి, సిఆర్పిలు బాలరాజు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి పల్లి మోడల్ స్కూల్ లో నూతన వంట గది ఏర్పాటు






జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 11 ప్రజా గొంతుక న్యూస్ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాలమేరకు వెల్గటూర్ మండలంలోని కుమ్మరిపల్లి మోడల్ స్కూల్లో నూతన కిచెన్ షెడ్డు మరియు సంకెనపల్లి నూతన గ్రామ పంచాయతీ కార్యాలయానికి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, ఎంపిడిఓ కృపాకర్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి,మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్,ఆలయ కమిటీ చైర్మన్ పూధరి రమేష్,మాజీ ఉప సర్పంచ్ లు గుండాటి సందీప్ రెడ్డి, ముచ్చర్ల తిరుపతి,బిసి సెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గంధ్ర శ్రీకాంత్ రావ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జూపాక ప్రవీణ్,బిసగోని హరీష్ గౌడ్, సప్ప లింగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల రవి, దుంపటి సత్యం,పాదం శ్రీనివాస్, నాయకులు మన్నె జితేందర్, వేణుక శ్రీనివాస్, అన్నమనేని సత్యనారాయణ రావు,రామిళ్ల లక్ష్మణ్, మొకనపెల్లి సతీష్,ఆశయ్య,వేముల ప్రవీణ్, గర్వన్దుల శ్రీనివాస్,నర్సయ్య, రాయంచు సతీష్,శ్రీహరి, బుచ్చయ్య,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ప్రసాద్,పంచాయతీ రాజ్ ఏ.ఈ రాజ్ ,కుమ్మరిపల్లె,సంకనపెల్లి పంచాయతీ సెక్రటరీ లు పాల్గొన్నారు.

## యూరియా బస్తాలు వద్దు! నానో యూరియా ముద్దు!

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లా వ్యవసాయ శాఖ గురువారం ఒక ప్రకటనలో తెలిపిన వివరాలురైతుజనసమూహానికి ముఖ్యమైన విజ్ఞప్తి యూరియా బస్తాలపై ఎక్కువగా ఆధారపడటం వల్ల అక్రమ వృద్ధి తలెత్తింది. ఈ వానాకాల సీజన్లో 25,353 మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు తర్వాత వెనుకకి చేసేందుకు అమరిక చేసాం.పెద్దపల్లి జిల్లా వ్యవసాయ శాఖ కరుణ వలన సూచిస్తున్నది వరి పంట రెండో, మూడో దఫా సేంద్రీయ ద్రవ రూపంలో నానో యూరియా పిచ్చికారి తప్పనిసరి.ఆకులు సక్రమంగా తడిచే విధంగా నానో యూరియా పిచ్చికారి వడగట్టండి డ్రోన్లుతో కూడా ఈ కార్యక్రమం చేయొచ్చు.నానో యూరియా గూడా రోజులోనే వృథా కాని తేడాతో, పోషకాలను మెల్లగా అందిస్తూ అధిక దిగుబడులు ఇస్తుంది.దయచేసి: నానో యూరియా పై అపోహలను విడిచిపెట్టి, యూరియా బస్తాల వదిలి, నానో యూరియాను ఉపయోగించి ఎకరానికి 5 నుండి 7 బస్తాల అదనపు పంట దిగుబడి సాధించండి.నానో యూరియా ధర, రూ.150 మాత్రమే, జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా అందుబాటులో ఉంది.ఈ వేగవంతమైన సూచనలతో పంట పెంపకం చేయండి.

## బీసీ హక్కుల సమస్యలపై ఆర్డిఓకి.. వినతి పత్రం అందజేసిన.. పల్నాటి యాదయ్య



రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 11:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో... బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో... రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య ఆధ్వర్యంలో... కందుకూరు ఆర్డీవో గారికి బీసీ హక్కుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు పల్నాటి యాదయ్య మాట్లాడుతూ... బీసీలు ఎదురుకుంటున్న సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో ఎంపీటీసీ లకు సర్పంచులకు వర్డ్ సభ్యులకు ప్రతి గ్రామంలో జనాభా ప్రతిపాదిక రిజర్వేషన్లు ఇవ్వాలని అన్నారు. బీసీ బందు బడ్జెట్ లో ప్రవేశపెట్టి ఆర్థికంగా ఆదుకోవాలని కోరుచున్నాము. కేంద్రంలో రాష్ట్రంలో నామినేట్ పోస్టులలో కూడా బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి. ప్రైవేట్ రంగంలో కూడా బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి. ఆర్థికంగా వెనుకబడిన పది శాతం కోటాలపై సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సామాజిక కోణంలో వర్తింపజేయాలి. రాజ్యాంగం ప్రకారం బీసీలకు హక్కులు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం మొద్దు నిద్ర నుండి మేలుకోవాలి. విద్యా హక్కు చట్టం ప్రకారం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల పిల్లలకు న్యాయమైన ఉచిత విద్య అందుబాటులోకి తేవాలి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కేంద్ర బీసీలకు ఇతర వర్గాలకు ఇండ్లు మంజూరు చేసి ఇంటికి 10 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. బీసీలకు ఆర్థిక అభివృద్ధిక చేతి వృత్తుల వారికి చిన్న మధ్య తరహా పరిశ్రమలు నెలకొల్పడానికి చిరు మధ్యతరగతి వ్యాపారులకు బ్యాంకులతో సంబంధం లేకుండా ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలి. మహిళ సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేకుండా 10 లక్షల రూపాయలు వరకు రుణాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇవన్నీ వెంటనే హామాలు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమం లో పాల్గొన్న బీసీ సంఘం మహేశ్వరం మండలం కన్వీనర్ రాపోలు రమేష్. బీసీ సంఘం బాలాపూర్ మండల కన్వీనర్ డి. శంకరయ్య. బీసీ సంఘం కందుకూరు మండల కన్వీనర్ బి. రామచద్రయ్య. రాజు. నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయులకు ఇండియన్స్ యూత్ ఆధ్వర్యంలో సన్మానం

కామారెడ్డి/పాల్వంచ. ప్రజాగొంతుక. న్యూస్ ప్రతినిధి కరుణాకర్ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన తోట బాలరాజ్, గ్యార బాబయ్యలకు పాల్వంచ ఇండియన్స్ యూత్ అధ్యక్షులు శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.విద్యార్థులకు మంచి విద్యాబోధన చేసి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సిములు, రాజు, స్వామి,ఎల్లయ్య,రమేష్, శంకర్ బాబు, మైసయ్య, రవి పాల్గొన్నారు.




## కామారెడ్డి డిఎస్పీ ని మర్యాద పూర్వకంగా కలిసిన. ఏం ఆర్ పి ఎస్ నాయకులు


కామారెడ్డి ప్రజాగొంతుక. న్యూస్ ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లా డీఎస్పీ చైతన్య ను మర్యాదపూర్వకంగా కలిసి మేడంకు శాలువా కప్పి బోకే ఇవ్వడం ఇచ్చి, సన్మానం చెయ్యడం జరిగింది మాదిగ రాజకీయ పోరట సమితి, ఏం ఆర్ పి ఎస్ రాష్ట్ర ఉపాద్యక్చులు, ఆర్. బాగయ్య, జిల్లా అద్యక్చులు, చిట్యాల సాయన్న మాదిగ, కొత్తూరి గంగయ్య,, అన్నపల్లి మహేష్,, ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు జై బీమ్ జై మాదిగ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## అటవీ శాఖ సిబ్బంది అధైర్యపడవద్దు ఘనంగా అటవీ శాఖ అమరవీరుల దినోత్సవం..

## జిల్లా అటవీశాఖఅధికారిభోగానిఖీత



ప్రజా గొంతుక. న్యూస్ కామారెడ్డి ప్రతినిధి కరుణాకర్ కామారెడ్డి :. జిల్లా అటవీశాఖ అమరవీరుల దినోత్సవం సందర్భంగా గురువారం రోజున జిల్లా ఆటవిశాఖ కార్యాలయంలో జిల్లా అటవీ శాఖ అధికారిణి భోగా నికిత అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అటవీశాఖ అమరవీరుల సంరక్షణలో ప్రాణాలు అర్పించిన అటవీ అమరవీరుల త్యాగాలను గుర్తు చేశారు.సిబ్బంది ఎవరు కూడా అధైర్య పడవద్దని ఏవైనా సమస్యలు ఎదురైతే సమిష్టిగా ఎదుర్కోవాలని ఆమె సూచించారు. అనంతరం కామారెడ్డి పట్టణంలో ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అటవీ డివిజన్ అధికారి రామకృష్ణ బాన్స్వాడ అడవి డివిజన్ అధికారి సునీత,జిల్లా రేంజ్ అధికారులు హబీబ్,రమేష్, వాసుదేవ్, చరణ్ తేజ, హిమచందన, రవికుమార్, సంతోష్, జె ఎఫ్ ఓ జిల్లా అధ్యక్షులు శ్రీమతి సుల్తానా జిల్లా అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్యాబ్ స్కూల్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 11 ( ప్రజా గొంతుక )జీడిమెట్ల పారిశ్రామిక వాడ షాపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయం లో గురువారం ట్రాన్స్ పోర్ట్ రంగానికి సంబంధించిన స్కూల్ అండ్ క్యాబ్ డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రవీణ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఏఐటియూసి రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ యూసుఫ్,సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ లు మాట్లాడుతూ 1920లో ఏఐటియూసి నీ స్థాపించడం జరిగినదని నాటి నుండి నేటి వరకు కార్మికుల పక్షాన కార్మిక హక్కుల సాధనకై నిరంతరం పోరాడే ఏకైక సంఘం ఏ ఐ టి యూ సి అని తెలిపారు.అందులో భాగంగా నేడు నగరంలోని క్యాబ్, డ్రైవర్లు స్కూల్ కాలేజీల పిల్లల రవాణా కి బండ్లు పెట్టి నడుపుతున్న డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారి హక్కుల సాధనకై వారికి సౌకర్యాల కల్పనకై నిరంతరం అండగా ఏ ఐ టి యూ సి ఉంటుందని తెలిపారు.అసంఘటిత రంగంలో పని చేస్తున్న ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్లందరికీ మిగిలిన అసంఘటిత కార్మికులతో కలిపి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అట్టి బోర్డు ద్వారా సంక్షేమ పథకాలైన ఇన్సూరెన్స్ వైద్య సదుపాయాలు, డ్రైవర్ల పిల్లల చదువులకు ఫీజులు,ఇండ్లు లేని వారికి ఇండ్ల సౌకర్యం,60 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ అమలు చేసే విధంగా సంక్షేమ బోర్డు ఉండాలని డిమాండ్ చేశారు.డ్రైవర్లకు కనీస వేతనం 36000 రూపాయలుగా జి.ఓ విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా యూనియన్ నూతన కమిటీనీ ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షునిగా ప్రవీణ్,అధ్యక్షునిగా శ్రీరామ్ శ్రీనివాస్ చారి,ఉపాధ్యక్షునిగా మేకల శ్రీనివాస్,కార్యదర్శిగా మురళి, సహాయ కార్యదర్శిగా పెంటారెడ్డి, కోశాధికారిగా గోవర్ధన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ రావు లతో పాటు కమిటీ సభ్యులుగా 7గురితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్వామి,శ్రీనివాస్,మండల అధ్యక్షులు హరినాథ్ రావు,నాయకులు దుర్గయ్య,దప్పు రామస్వామి,బాబు తదితరులు పాల్గొన్నారు.







## మహేశ్వరం మోడల్ స్కూల్లో సమస్యలు పరిష్కరించాలి

సమయం పాటించని ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలి స్కావెంజర్స్ నిధుల స్కాంపై అధికారులు చర్యలు తీసుకోవాలి ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే వై ప్రణయ్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 11:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో.... భారత విద్యార్థి ఫెడరేషన్( ఎస్ఎఫ్ఐ ) మహేశ్వరం మండల కమిటీ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపల్ గోపి ఇష్టానుసారంగా పాఠశాలకి వస్తున్నారు కనీసం సమయం పాటించకుండా వెళ్ళిపోతున్నారు. పాఠశాలకు పెద్దదిక్కుగా ఉన్న ప్రిన్సిపల్ సమయం పాటించకుండా ఉంటే తోటి ఉపాధ్యాయులు ఏ విధంగా ఉంటారని ప్రశ్నించారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్య లో నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద స్కావెంజర్ల జీతాల కోసం వచ్చే నిధుల్లో అవకతవకలు జరిగి నట్లు కనిపిస్తుందని చెప్పారు. ఈ పాఠశాలలో 825 మంది విద్యార్థు లున్నారు. వీరి సంఖ్యకు అనుగణంగా 2024 ఆగస్టు నుంచి నెలకు రూ.20 వేల చొప్పున స్కావెంజర్ల జీతాల కోసం ప్రభుత్వం నుంచి విడుదలవుతున్నాయి. ఇద్దరు స్కావెంజర్లను నియమించి వారికి రూ.10 వేల చొప్పున ఇవ్వాల్సి ఉండగా రూ.7 వేల చొప్పున ఇస్తూ రూ.6 వేలు పక్కదారి పట్టిస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిద్దు, తరుణ్,రాహుల్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడమే నాధ్యేయం

– వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రజా గొంతుక ప్రతినిధి /వర్ధన్నపేట శాయంపేట / సెప్టెంబర్ 6 :నాపై నమ్మకంతో ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల సమస్యలను పరిష్కరించడమే తన ధ్యేయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గురువారం 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ స్మశాన వాటికలో రూ.17లక్షల నిధులతో చేపట్టనున్న కనీస మౌలిక వసతుల పనులకు ఎమ్మెల్యే నాగరాజు శంకుస్థాపన చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ నగర్ గ్రామ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ లో విలీనమైన గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సాధించి నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రతి చోట కనీస మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. స్మశానవాటికలు కూడా ప్రజాజీవనంలో ఒక ముఖ్యమైన భాగం అని ఇక్కడికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీరు విద్యుత్ కూర్చునే సదుపాయం షెడ్లు టాయిలెట్స్ తదితర సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఎస్సార్ నగర్ వరద ముంపు సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రూ.50 లక్షల నిధులతో శాశ్వత డ్రైనేజీ పనులు చేపట్టినట్లు తెలిపారు. 14వ డివిజన్ పరిధిలో ఎవరైనా భూకబ్జాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి విద్య వైద్యం రైతు సంక్షేమం పట్ల ప్రత్యేక దృష్టి సాధించినట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా నా జీతం నుంచి పలు కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. యూరియా విషయంలో రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోక పోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరైన సమయం స్పందించి రైతులకు యూరియా అందిస్తున్నారని అన్నారు.ఎన్టీఆర్ నగర్ లో మహిళా సంఘాల సమావేశం కోసం కమ్యూనిటీ హాల్ నిర్మించాలని మహిళలు కోరగా స్పందించిన ఎమ్మెల్యే తన తన కోట నుండి నిధులు కేటాయించి కమ్యూనిటీ హాల్ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ కోరిక మేరకు ఎన్టీఆర్ నగర్ లో బస్తీ దవాఖాన ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ఎన్టీఆర్ నగర్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి యాదగిరి గౌరవ అధ్యక్షుడు పిట్ట నగేష్ కార్యదర్శి ఈర్ల రాజు కోశాధికారి కర్రు రాజేందర్ కాంగ్రెస్ పార్టీ, అభివృద్ధి కమిటీ నాయకులు ఆర్మూర్ కుమార్, బొల్లం రవి, ఓర్సు అంజయ్య, రమేష్ రెడ్డి, కస్తూరి భరత్, పిట్ట సుధీర్, రాజబాబు, ప్రశాంత్, సారంగం మహిళ నాయకురాళ్ళు శైజధి, పిట్ట సరస్వతి, సుజాత, ఎలేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/రిపోర్టర్ నూక రాందాసు కెమికల్ %డ% ఫార్మాస్యూటికల్ పరిశ్రమల్లో ఉద్యోగ భద్రతపై అవగాహన కల్పించడానికి ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ ప్రోగ్రామ్ను కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,పరిశ్రమల్లో సేఫ్టీకి ప్రాధాన్యం ఇవ్వాలని మేనేజ్మెంట్పై దృష్టి సారించారు.పాశమైలారం సిగాచి ప్రమాదం అందరికీ పాఠం కావాలని, కేవలం ?20 లక్షలతోనే ఆ ప్రమాదం నివారించవచ్చని, కానీ నిర్లక్ష్యం కారణంగా 53 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు.కంపెనీల్లో జీరో ఆక్సిడెంట్ స్టాండర్డ్ను అమలు చేయాలని సూచించారు.రెడ్ కేటగిరీ కంపెనీలపై ప్రత్యేక దృష్టి పెట్టి, సేఫ్టీ లోపాలు ఉంటే నోటీసులు ఇవ్వబోతున్నామని హెచ్చరించారు.ప్రతి నెల కార్మికులకు భద్రతపై ఒకరోజు శిక్షణ తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు.ఈ సమావేశంలో కెమికల్, ఫార్మసిటికల్ కంపెనీల ప్రతినిధులు, ఐటిఐ కాలేజీల ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.





## 110 ఏళ్ల తాళ్లపల్లి పోచమ్మకు ఘన సన్మానం.

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన తాళ్లపల్లి పెళ్లి పోచమ్మ శతాధిక వయస్సులో కూడా ఆరోగ్యంగా జీవన యాత్రను కొనసాగిస్తూ 110 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆమెకు ఘనంగా సన్మానం నిర్వహించడం జరిగింది. తాళ్లపల్లి పోచమ్మ భర్త మైసయ్య, ఐదుగురు కొడుకులు, ఐదు కుమార్తెలతో విశాలమైన కుటుంబాన్ని దీవించారు. ఆమె దశాబ్దాలుగా అనుభవాలతో నిండిన జీవన యాత్ర కనగర్తి గ్రామానికి ఒక గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా మాదిగ మిత్ర మండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటగిరి పాపయ్య ప్రత్యేకంగా హాజరై తాళ్లపల్లి పోచమ్మ కి మనోహరమైన సన్మానాన్ని అందజేశారు. ఈ వేడుకలో తాళ్లపల్లి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, స్నేహితులు ఉత్సాహంగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంజయ్య, దుర్గయ్య, రామస్వామి, గాజుల సమ్మయ్య, మహేందర్, రాజు, స్వామి, రవికుమార్ తదితరులు సమిష్టిగా హాజరై గౌరవాన్ని చాటారు.గ్రామ స్వభావ సేవకులు, మిత్రులు, బంధువులు ఈ వేడుకలో హర్షం వ్యక్తం చేస్తూ, 110 సంవత్సరాలు జీవించి సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్న తాళ్లపల్లి పోచమ్మ దీర్ఘాయుష్షు ఒక గొప్ప కుటుంబ పరంపర ప్రతిభను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.తన అద్భుతమైన సహనం, ఆరోగ్య పరిరక్షణతో సమానంగా జీవన విలువలను ఆచరించి, తరతరాల వారిని దీవిస్తూ సాగిస్తున్న ఈ సూర్యోదయ సమాన జీవన యాత్ర గ్రామానికి గౌరవాన్ని తీసుకొచ్చింది



## సమాజ సేవలో గురువుల కృషి వెలకట్టలేనిది: జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి

విద్యార్థులకు పరీక్ష అట్టలు అందజేత మండల ఉత్తమ గురువులకు సన్మానం రామారెడ్డి ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం. మద్దికుంట. జడ్పీహెచ్ ఎస్.సమాజ సేవలో గురువుల కృషి వెలకట్టలేనిదని, మెరుగైన సమాజం కోసం గురువులు పాత్ర గొప్పదని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మండలంలోని మద్దికుంట 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ఆటోలను అందజేశారు. అనంతరం మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయురాలు రమ దేవి, మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న లను శాలువాలతో సన్మానించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులనుదేశించి మాట్లాడుతూ.... గురువుల సూచనల మేరకు విద్యార్థులు కష్టపడి చదవాలని,క్రమశిక్షణతో మంచి జ్ఞానాన్ని పొంది ఉన్నత స్థానంలో స్థిరపడి సమాజ సేవలో తమ వంతు పాత్రను పోషించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రగోతం రెడ్డి, దుంపల బాలరాజు, గజ్జల బాలరాజు, రేకులపల్లి కిష్టారెడ్డి, దుంపల శ్రీకాంత్, దుంపల ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నీటమునిగి వ్యక్తి మృతి...

ప్రజాగొంతుక (పాపన్నపేట సెప్టెంబర్ 11) నీటమునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఏడుపాయల వద్ద గురువారం చోటు చేసుకుంది.ఏఎస్సై దేవీదాస్ కథనం ప్రకారం...మెదక్ పట్టణానికి చెందిన దొంతుల మహేష్ కుమార్ (42) వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.ఈనెల 6న ద్విచక్రవాహనంపై ఇంటి నుంచి బయటకు వెళ్లాడు.ఏడుపాయల వద్దకు వచ్చి అక్కడ మంజీరానదిలో కొట్టుకుపోయాడు.తిరిగి




ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు చుట్టూ పక్కల వెతికిన ఆచూకీ లభించలేదు.గురువారం ఆలయ సమీపంలో నదిపాయ వద్ద నీటిలో కొట్టుకువచ్చి పొదల్లో తట్టుకుని కుళ్లిన స్థితిలో ఉన్న ఓ వ్యక్తి మృతదేహం స్థానికులకు కనిపించింది.పోలీసులకు సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.కుటుంబీకులు ఆనవాళ్లను బట్టి మృతి చెందింది సంతోష్ కుమార్ గా గుర్తించారు.పంచనామా నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.తన తమ్ముడి మృతిపై అనుమానం ఉందని మృతుడి అన్న అశ్వనీకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

# ముగ్గురు రైతులకు చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజ్జన్న...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే విజయరమణరావు యాసంగి సీజన్%-%2025 లో పెద్దపల్లి మార్కెట్ యార్డ్ లో వర్షానికి తడిసి పాడైపోయిన వరి పంటకు గాను ఒరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా గురువారం మంజూరైన బీమా పరిహారాన్ని ముగ్గురు రైతులకు చెక్కుల రూపంలో పంపిణీ చేశారు.మార్కెట్ యార్డ్ లో పాడైపోయిన వరి పంటకు ఇన్సూరెన్స్ క్లెయిం పరిహారం అందజేయడం రాష్ట్రంలో ఇదే మొదటి సారి. రైతులు ఎంతో ఆనందం వ్యక్తం చేయగా, ఎమ్మెల్యే మార్కెటింగ్ శాఖ పనితీరును



అభినందించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ ఈర్ల స్వరూప , డీఎంఓ ప్రవీణ్ రెడ్డి, సెక్రటరీ మరియు ఏఎంసీ సభ్యులు పాల్గొన్నారు.మొత్తం ?41,050/- బీమా పరిహారం 3 మంది రైతులకు అందజేశారని తెలిపారు.

# గ్రూప్ వన్ పరీక్షను తిరిగి నిర్వహించాలి..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం రాష్ట్ర హైకోర్టు తీర్పు మేరకు గ్రూప్ వన్ పరీక్షలను రద్దుచేసి తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు పెద్దపల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలియజేశారు. టిఆర్ఎస్వి రాష్ట్ర



మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజుల శివకుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. నిరుద్యోగులకు తీవ్ర నష్టం జరిగిందని పేర్కొంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కర్రె దేవేందర్ రెడ్డి, కొమ్ము సతీష్, ముత్యం లక్ష్మణ్ గౌడ్, కుక్క మనోజ్, వెన్నం రవీందర్ , శ్రీను, రాజు, మల్లేష్, శంకర్, రమేష్, సుధాకర్, మనోజ్, నారాయణ పాల్గొన్నారు.




# పేద ప్రజలకు సేవా చేయాలి : మెదక్ ఎంపీ రఘునందన్

ప్రజా గొంతుక (పాపన్నపేట సెప్టెంబర్ 11)పేద ప్రజలకు సేవా చేయాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు భాజపా శ్రేణులకు సూచించారు. గురువారం కొత్తపల్లి లోని ఓ ఫంక్షన్ హాల్ లో మండల స్థాయి కార్యశాల కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా పక్షంలో భాగంగా స్వచ్ఛ భారత్ కై మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా,మండల అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్,వడ్ల సంతోష్,నాయకులు గడ్డం శ్రీనివాస్,సత్యనారాయణ,రా ములు,సుధాకర్,భూషణం,వడ్ల బాగేష్,ప్రకాష్ నాయక్,భాగేష్, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు .



# 15వ తారీకు నేలకొండపల్లి తహశీల్దార్ కార్యాలయం ముట్టడి

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి వి హెచ్ పిఎస్ సి హెచ్ పి ఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో తహశిల్దార్ కార్యాలయం ముట్టడిని ఈరోజు నేలకొండపల్లి మండల కేంద్రంలోని అత్యవసర సమావేశం నిర్వహించడం ఈ సమావేశంలో ఎం ఆర్ పి ఎస్ నేలకొండపల్లి మండల ఇంచార్జ్ తోళ్ల సురేష్ మాదిగలి మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 6 గ్యారంటీల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ పెంచుతాను అని బహిరంగంగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు వృద్ధులకు వితంతువులు ఒంటరి మహిళలకు గీత కార్మికులకు చేనేత కార్మికులకు సమస్త పింఛన్దారులకు పెన్షన్ పెంచుతా అని 55 లక్షల మంది పింఛన్దారులతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్నా కూడా పింఛన్లు పెంచకుండా కాలయాపన చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై మన నాయకుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో తాడోపేడు సోమవారం 15వ తారీకు జరగబోయే తహశీల్దార్ కార్యాలయం ముట్టడిలో ప్రతి ఒక్క పెన్షన్ దారులు భాగస్వాములు కావాలని కోరడం జరిగిందియొక్క కార్యక్రమంలో ఏం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు పొట్ట పింజర బాలస్వామి మాదిగలిఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తోళ్ళ వెంకన్న మాదిగఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాయబారపు గురవయ్య మాదిగ ఎం ఆర్ పి ఎస్ మండల నాయకులు చారి శ్రీను మాదిగలిఎమ్మార్పీఎస్ నాయకులు మారేపల్లి రామదాసు మాదిగఎమ్మార్పీఎస్ నేలకొండపల్లి టౌన్ అధ్యక్షులు గుండెపొంగు శ్రీకాంత్ మాదిగకుక్కల లక్ష్మి మాదిగ చారి పాల్గొన్నారు

# ఉపాధ్యాయ వృత్తి సేవ, సమాజానికి దారిదీపం బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్

చదువు ఒక్కటే పేదల తలరాత మార్చగల శక్తి బడ్జెట్ స్కూల్స్ ఉపాధ్యాయులకు ఘన సన్మానం శంషాబాద్, మన సాక్షి గొంతుక :శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్‌లోని ఎస్.ఎన్.రెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి హాజరయ్యారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర




ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ, "చదువు ఒక్కటే పేదల తలరాతను మార్చగలదు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును ఉపాధ్యాయుల చేతుల్లో ఉంచుతారు. ఉపాధ్యాయ వృత్తి వృత్తి కాదు, అది సమాజానికి చేసిన సేవ" అని అన్నారు. తన జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవడానికి ఉపాధ్యాయులే మార్గం చూపారని గుర్తు చేసుకున్నారు.కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ వేడుకలో మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్, టీపీసీ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# నూతన ఎంపిడిఓ శ్రీనివాస్ కు సన్మానం.

(ప్రజా గొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:11:: చేర్యాల న్యూస్::చేర్యాల మండల నూతన ఎంపిడిఓ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ కి, వనమోత్సవ సైనికుడు ఆరుట్ల లింగం మర్యాద పూర్వకంగా శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లింగం వారితో మాట్లాడుతు, మండల సంబంధిత పలు గ్రామాలలో అనేక సమస్యలు ఉన్నాయని, అభివృద్ధికి సహకరించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పనులు చేయాలని కోరారు. అదేవిధంగా నూతన ఎంపిడిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ, మండల అభివృద్ధికి తన వంతుగా పూర్తి సహకారం అందిస్తానని అందుకు మండల స్థాయి అధికారులు, మరియు సచివాలయ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిదులు, పార్టీ నాయకులు, ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం ఆరుట్ల లింగం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.







# పేదల కోసం భూపోరాటంలో కోర్టుకు హాజరైన కమ్యూనిస్టులు

31 నెలలుగా ఇళ్ల స్థలాల కోసం సాగుతున్న పోరాటం ప్రభుత్వ భూమిపై నిరుపేదల గుడిసెలు%ొ% పట్టాల కోసం ఎదురుచూపు చేవెళ్ల ప్రతినిధి, ప్రజా గొంతుక :చేవెళ్ల నియోజకవర్గంలో ఇల్లు లేని పేదలకు గృహస్థలాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ కమ్యూనిస్టు పార్టీ గత 31 నెలలుగా భూపోరాటం కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో నమోదైన కేసులో గురువారం సీపీఐ నాయకులు చేవెళ్ల కోర్టుకు హాజరయ్యారు.చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 75లో నిరుపేదలకు ఇళ్లు కట్టేందుకు స్థలాలు ఇవ్వాలని సీపీఐ తరచూ ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించింది. పెద్ద ఎత్తున ధర్నాలు, మహాసభలు నిర్వహించింది. ఈ ఆందోళనల కారణంగా అప్పట్లో భూపోరాట కేసు చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో నమోదైంది.కోర్టుకు హాజరైన వారిలో సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర సమితి సభ్యుడు కే. రామస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ, మండల కార్యదర్శి ఎం. సత్తిరెడ్డి, మొయినాబాద్ మండల కార్యదర్శి కె. శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎం. సుధాకర్ గౌడ్, గీత పని వాళ్ల సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్, నరేష్, వినోద తదితరులు ఉన్నారు.ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకుని ఇంకా పట్టాల కోసం ఎదురుచూస్తున్నారని, పేదల కోసం ఎర్రజెండా పోరాటం ఆగదని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.


జై మున్నూరు కాపు   జై జై మున్నూరు కాపు
మున్నూరు కాపు హక్కుల సాధనకై
చలో గాంధీ భవన్
మున్నూరు కాపు కార్పొరేషన్ కి 2వేల కోట్లు నిధులు కేటాయించి విధివిధాలు ప్రకటించాలి.
మున్నూరు కాపు బిడ్డను మంత్రివర్గంలోకి తీసుకోవాలి
మున్నూరు కాపు సంఘం తెలంగాణ
మున్నూరు కాపు యువత

# మున్నూరుకాపు హక్కుల సాధనకై నేడు ఛలో గాంధీ భవన్

కామారెడ్డి ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి కరుణాకర్ మున్నూరుకాపు హక్కుల సాధనకై రేపు మున్నూరుకాపు రాష్ట్ర సంఘాలు మున్నూరుకాపు సంఘం తెలంగాణ మరియు మున్నూరు కాపు యువత అలాగే మున్నూరు కాపు మహిళా సంఘం మరియు మున్నూరుకాపు సోషల్ మీడియా సంఘం ఆధ్వర్యంలో చలో గాంధీ భవన్ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ జీవో రిలీజ్ చేసిన మున్నూరుకాపు కార్పొరేషన్ అమలు పరచడం లేదు. దీన్ని నిరసిస్తూ మున్నూరు కార్పొరేషన్ విధివిధానాలు రెండు వేల కోట్లతో బడ్జెట్ వెంటనే ప్రకటించాలని. అలాగే మున్నూరు కాపు బిడ్డకి రాష్ట్ర మంత్రివర్గంలో అవకాశం కల్పించని డిమాండ్ చేస్తూ ఈ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కాంగ్రెస్ పార్టీ దృష్టికి ఈ రెండు నిర్ణయాలను బలంగా తీసుకువెళ్లడం కోసం మున్నూరు కాపు సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో తెలంగాణ లోని అని రాష్ట్ర సంఘాలు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.ముఖ్య గమనిక : – ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి మండల స్థాయి గ్రామ స్థాయి కుల బాంధవులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతూ.బండి సంజీవ్ పటేల్‌రాష్ట్ర అధ్యక్షులు మున్నూరు కాపు యువత

# రక్త నరాల వ్యాధితో బాధపడుతున్న బైనగిరి రాములుకి 2 లక్షల రూపాయల ఎల్ఓసి అందజేత

ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్), కోరుట్ల జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని 16వ వార్డులో నివాసం ఉంటున్న బయనగిరి రాములు అనే వ్యక్తి గత కొంతకాలంగా రక్త నరాల వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ మధ్యకాలంలో ఆయన కొన్ని రక్తనాళాలు పనిచేయకపోవడంతో నడుము భాగం నుండి పాదాల వరకు రక్తము సరిగ్గా అందకపోవడంతో కాళ్లకు ఇన్ఫెక్షన్స్ అవుతుంది. తను ఆసుపత్రిలో వ్యాధి నివారణ కోసం చూపించగా ఐదు ఆరు లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. పేదరికంలో ఉన్న



VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor,
Dr.B.R.Ambedkar Telangana
Secretariat Hyderabad.
Ph.No. 040-23450466
Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.9720/CMRF-LOC/2025, Dated:10-09-2025

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:09-09-2025

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Bynagiri Ramulu, S/O Lalaiah, H.No.1-5-22/25, JAGITAL to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,00,000/-(Rupees Two Lakh Only) to undergo left iliac angioplasty and stenting.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,
(Vemula Srinivasulu)

Copy to:
SRI SRINIVAS AADI ,
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP

Copy to:
Bynagiri Ramulu,
S/O Lalaiah,
H.No.1-5-22/25, JAGITAL

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

రాములు కుటుంబం ఏమి చేయాలో తెలియక జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావును తాజా మాజీ కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డిలతో కలిసి వెళ్లి వివరించారు. వెంటనే స్పందించిన జువ్వాడి నరసింహారావు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ 2 లక్షలు ఎల్ఓసిని అందజేశారు. ఈ సందర్భంగా రాములు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో దేవుడు లాగా నర్సింగారావు తమరికి రూ 2 లక్షల సహాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగారావు ,జువ్వాడి కృష్ణారావు, పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కమ్యూనిస్టు పార్టీలు ఏకమై ఐక్య ఉద్యమాలు చేయాలి

తెలంగాణ అమరుల చరిత్రను భావి తరాలకు తెలియజేసేందుకే వారోత్సవాలు సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు సూర్యాపేటలో ఘనంగా ప్రారంభమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : దేశంలో కమ్యూనిస్టు పార్టీల మధ్య ఐక్యత లోపించడంతో భూమి భుక్తి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తూ మతోన్మాదులు రాజ్యమేలుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. ఈనెల 11 నుంచి 17 వరకు జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను గురువారం స్థానిక కామ్రేడ్ ధర్మబిక్షం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి భుక్తి విముక్తి కోసం 4వేల మంది బలిదానాలతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందూ ముస్లింల మధ్య జరిగిన ఘర్షణగా మతోన్మాద బిజెపి ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేయడం కోసమే సిపిఐ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా 500 సంస్థానాలను విలీనం చేయడంతో పాటు పదిలక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచడం జరిగిందన్నారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాట దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు ఎందుకు సంకోచిస్తుందో సమాధానం చెప్పాలని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాట సమయంలో లేని బిజెపి ఆర్ఎస్ఎస్ సహకారంతో రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేలా హైదరాబాదులో కార్యక్రమాన్ని నిర్వహించడం సిగ్గుచేటన్నారు. నిజం రాజులు ప్రతిదానికి పన్నులు వేస్తే నేడు ప్రభుత్వం ఒకే దేశం ఒకే ప్రజ ఒకే పన్ను పేరుతో జీఎస్టీ విధిస్తూ ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తుందన్నారు. జీఎస్టీ స్లాబులను తగ్గించి ఏదో గొప్పగా జీఎస్టీ తగ్గించామని ఓట్ల కోసం ప్రచారం చేసుకుంటుందన్నారు. తెలంగాణలో రైతులు యూరియా కోసం అవసర పడుతున్నారని దీనికి కారణం బిజెపి ప్రభుత్వమే అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నది కాబట్టి సరిపడా యూరియా ఎరువులు ఇవ్వకుండా ఇబ్బందుల పాలు చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు చేసేందుకు కమ్యూనిస్టులు కలసి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ జిల్లా నాయకులు చామల అశోక్ తల్లిదండ్రులు సీనియర్ కమ్యూనిస్టు నాయకులు చామల లచ్చయ్య, విజయలక్ష్మి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడంతోపాటు సీనియర్ నాయకులు ఖమ్మంపాటి అంతయ్య చేతులమీదుగా సిపిఐ జెండాను ఆవిష్కరింపజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎల్లంల యాదగిరి, పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, సీనియర్ నాయకులు ఖమ్మం పార్టీ అంతయ్య, సీనియర్ పాతికేయలు దేగల జనార్ధన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవీందర్, చివ్వెంల మండల కార్యదర్శి ఖమ్మం పార్టీ రాము, ఏఐటీయూసీ జిల్లా నాయకులు జి, రాజారామ్, సిపిఎం జిల్లా నాయకులు బుర్రి శ్రీరాములు, ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి ఎడెల్లి శ్రీకాంత్, ధరావత్ శివరాం, ప్రముఖ న్యాయవాదులు తలమల హస్సేన్, పెంద్ర కృష్ణ, గాలి కృష్ణ, దంతాల పద్మ రేఖ, దేశ గాని హేమలత, పొదిలి వెంకటమ్మ, చామల దమయంతి, వాడపల్లి వెంకన్న, ఐతరాజు లింగయ్య రిక్షా యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణా సాయుధ పోరాట యోధుల త్యాగాలు చిరస్మరణీయం

సెప్టెంబర్ 17 ప్రజాస్వామ్య హక్కులు సాధించుకున్న సుదినం ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 11 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్: నైజాం నిరంకుశపాలన అంతంకోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిగా కేంద్ర, రాష్ట్ర నయాదోపిడికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట వారోత్సవాల్లో భాగంగా సుజాతనగర్ మండలం, నాయకులగూడెంలో సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన అమరుడు రావి నారాయణరెడ్డి స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో అయన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్వాతంత్ర్య భారత చరిత్రలో అపూర్వమైన అధ్యాయం అని, పేద రైతుల భూదాస్య నిర్మూలన, జమీందారీ వ్యవస్థ కూల్చివేత కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన పోరాటయోధుల త్యాగాలు శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఆ కాలంలో కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో వేలాది మంది రైతులు, కూలీలు, గిరిజనులు చేతిలో తుపాకీ, తాటి కోడలి, విల్లు, బాణాలు పట్టుకుని జమీందారుల దోపిడీకి ఎదిరించారని గుర్తుచేశారు. ఈ పోరాటం వల్లే వేలాది ఎకరాల భూమి పేదలకు పంచబడిందని, పల్లెల్లో గణనీయమైన సామాజిక మార్పులు చోటుచేసుకున్నాయని వివరించారు. రావి నారాయణరెడ్డి, మగ్దూం మొహియుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, బొమ్మగాని ధర్మభిక్షం, చాకలి ఐలమ్మ వంటి మహనీయ సాయుధ పోరాట యోధుల విగ్రహాలను, స్మారక కేంద్రాలను ఒకే ప్రదేశంలో ఏర్పాటు చేస్తే తెలంగాణ ప్రజలకు అది శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. అంతేకాకుండా ఈ పోరాట నాయకుల పేర్లు చిరస్థాయిగా నిలిచే విధంగా వివిధ ప్రభుత్వ పథకాలకు నామకరణం చేయాలని, పాఠ్యముషాల్లో చేర్చాలని, ప్రభుత్వాన్ని కోరారు. నాటి మహత్తర పోరాటాన్ని బిజెపి హైజాక్ చేసేందుకు యత్నిస్తుందని, రాచరికానికి, నిర్బంధానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని బీజేపీ, ఎంఐఎం పరస్పరం పబ్బంగడుపుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, సాయుధ పోరాటంలో నిజాం రాజుకు వ్యతిరేకంగా పోరాడిన వారిలో అన్ని వర్గాల వారు ప్రాణత్యాగం చేశారని బిజెపి, ఎంఐఎం గుర్తుంచుకోవాలన్నారు. కమ్యూనిస్టులు చేపట్టిన వీరోచిత పోరాటాలను తట్టుకోలేకనే నైజాం రాజు హైద్రాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన సుదినం సెప్టెంబర్ 17 అని పేర్కొన్నారు. సాయుధ పోరాట అమరులు ఆశించిన లక్ష్యాల సాధన దిశగా పోరాటాలు ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా 22 కేంద్రాల్లో వారోత్సవాలు ప్రారంభమయ్యాయని, 17న జిల్లా, రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున విలీన దినోత్సవాన్ని జరుపుతామన్నారు. మండల కార్యదర్శి కొమారి హన్మంతరావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్య దాస్రు, కందుల భాస్కర్, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు వి పద్మజ, కె రత్నకుమారి, జక్కుల రాములు, తాళ్లూరి పాపారావు, అజిత్, ఎస్ విజయలక్ష్మి, నాయకులు యూసుఫ్, బోయిన విజయవకుమార్, సత్యనారాయణ చారి, గుత్తుల శ్రీనివాస్, మిరియాల రాము, మూడ్ గణేష్, దండు నాగేశ్వర్ రావు, కోమారి కృష్ణ, ఈర్ల రమేష్, తాళ్లూరి ధర్మారావు, బాలు రామయ్య, శ్రీను, రమేష్, నరేష్, మెదిని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద మధ్యతరగతి ప్రజలకు అండ...

కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో అనారోగ్య సమస్యల వల్ల ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్యతరగతి ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలిపారు కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోని కోరుట్ల పట్టణ మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి 9 లక్షల 49 వేల విలువ గల 22 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులతో కలిసి పంపిణీ చేశారు అనంతరం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వైద్య క్రీడల పట్ల పెద్దపీట వేస్తున్నారని గత 20 వ్యవధిలో 4 కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేయడం జరిగిందన్నారు ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరిగింది అందులో భాగంగా కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామానికి చెందిన చిన్నారికి ఒక లక్షా 75 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందజేయడం జరిగిందన్నారు కోరుట్ల నియోజకవర్గంలోని సర్పరాజు పల్లి గ్రామంలో పైలట్ ప్రాజెక్టు కింద ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని త్వరలోనే అక్కడ గృహప్రవేశాలు చేపట్టబోతున్నారని కావున ప్రజలు కాంగ్రెస్ పార్టీ అందించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా చేపట్టుకోవాలని నిర్మాణాలు ఏ విధంగా జరిగితే ఆ విధంగా లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమవుతున్నాయి కావున ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరు కూడా త్వరగా ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లేదా మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యే డా.సి వంశీకృష్ణ కి జన్మదినం శుభాకాంక్షలు తెలిపిన రాంప్రసాద్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట నియోజకవర్గ ప్రజల కోసం క్షణక్షణం కృషి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకి జన్మదినం సందర్భంగా ప్రజల నుంచి శుభాకాంక్షల వెల్లువ కురుస్తోంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ "ప్రజల సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి పగలు రాత్రి తేడా లేకుండా కృషి చేస్తూ, అభివృద్ధి పథంలో అచ్చంపేటను ముందుకు నడిపిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నిజమైన ప్రజా నాయకుడు. విద్య, వైద్యం, రహదారులు, సేద్యానికి నీరందించే పథకాల సాధనలో ఆయన ప్రత్యేక పాత్ర వహిస్తున్నారు. పల్లె పల్లె తిరిగి ప్రజల సమస్యలు విని వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. నిజాయితీ, కర్తవ్యనిష్ఠ, సేవాభావం కలిగిన నాయకుడిగా ఆయనకు అచ్చంపేట ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానం ఉంది" అని పేర్కొన్నారు.ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఇప్పటి వరకు చేసిన సేవలను గుర్తు చేస్తూ, ఆయన వైద్య వృత్తిలో ఎన్నో పేదలకు ఉచిత వైద్యం అందించిన విషయం, ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ప్రజల అంచనాలను అందుకోవడంలో తీసుకుంటున్న నిర్ణయాలు ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు ఇమ్మడి సైదులు మాట్లాడుతూ "మా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఎల్లప్పుడూ ప్రజల కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, యువతకు ఉద్యోగావకాశాల కల్పన, మహిళా శక్తీకరణ %-% ప్రతీ అంశంలోనూ ఆయన పోరాటం ప్రశంసనీయం. భవిష్యత్తులో మరింత ఎత్తులకు ఎదిగి అచ్చంపేట ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటున్నాను. ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలి" అని ఆకాంక్షించారు.





# ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన...

ఓలియా దాసరి సంక్షేమ సంఘం, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11( ప్రజా గొంతుక): గద్వాల ఎమ్మెల్యేబండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన హెూలీయ దాసరి సంక్షేమ సంఘం సభ్యులు మరియు గద్వాల జిల్లా అధ్యక్షులు ఉప్పు అంజి,గద్వాల్ టౌన్ అధ్యక్షులు బొల్లు రాజశేఖర్, గద్వాల టౌన్ మాజీ అధ్యక్షుడు ప్రవీణ్,గద్వాల టౌన్ ఉపాధ్యక్షులు రాముడు,గద్వాల టౌన్ కార్యవర్గ సభ్యులు బొల్లు గణేష్లు, కలిసి ఎమ్మెల్యే గారిని దాసరి సంక్షేమ సంఘానికి ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందించాలనివారు కోరారు.

# నల్గొండ వెల్‌నెస్ సెంటర్ ఔషధాల సంక్షోభం......

పేరుకే వెల్‌నెస్ సెంటర్.ఉద్యోగస్తులను జర్నలిస్టులను పట్టించుకోని సెంటర్ నిర్వాహకులు..నల్గొండ జిల్లా ప్రతినిధి:ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్:11 ప్రభుత్వ వెల్‌నెస్ నిర్లక్ష్యంతో ప్రైవేట్ ఆస్పత్రుల బాట పడుతున్న ఉద్యోగస్తులు, జర్నలిస్టులు..నల్గొండ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జర్నలిస్టులు, ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన వెల్‌నెస్ సెంటర్ రూపకల్పన ఉన్నా%ెౌ% సదుపాయాలు మాత్రం లేవని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చేయి పట్టి చూసిన పాపాన పోలేదు అక్కడి వైద్యులు, అవసరమైన గోలిమందులు కూడా అందుబాటులో ఉంచకుండా నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారని బాధితులు చెబుతున్నారు. ముఖ్యంగా గత మూడు నెలలుగా షుగర్, బీపీ వంటి ప్రాణాంతక వ్యాధులకు అవసరమైన ఔషధాలు అందుబాటులో లేవని ఉద్యోగస్తులు జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉద్దేశించిన ప్రభుత్వ ఆసుపత్రిలోనే రోగులు ప్రైవేట్ ఫార్మసీలపై ఆధారపడాల్సి రావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. రోజూ వందలాది మంది రోగులు సెంటర్‌ను ఆశ్రయిస్తుండగా, అక్కడ ఔషధాల లభ్యత లేకపోవడం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోంది. అధికారులు ఈ సమస్యను పరిష్కరించే దిశగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగులు, జర్నలిస్టులు చెబుతున్న మాట ఏంటంటే "మాకు డాక్టర్ చెక్ చేస్తారు కానీ మందులు ఇవ్వడం లేదు, మూడు నెలలుగా షుగర్, బీపీ మందులు దొరకట్లేదు. ప్రైవేట్‌లో డబ్బులు పెట్టి కొనాల్సి వస్తోంది. ఇదే పరిస్థితి కొనసాగితే ఆరోగ్యసేవలపై నమ్మకం పోతుంది" అని ఉద్యోగస్తులు జర్నలిస్టులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఈ పరిణామంపై జిల్లా వైద్యాధికారులు స్పందించి, తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు, ఉద్యోగులు కోరుతున్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం12 సెప్టెంబర్ 2025



## బాల కార్మిక నిర్మూలన జరగాలి...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 (ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లా కేడిదొడ్డి మండలం కొండాపురం గ్రామంలో జిల్లా జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఆధ్వర్యంలో బాల కార్మిక నిర్మూలన వ్యవస్థ పై గ్రామ ప్రజలకు పెద్దలకు రైతులకు విద్యార్థులకు అందరికీ తమ ఆటపాట మాటలతో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు అవగాహన కల్పించారు.బడి ఈడు గల పిల్లలను బడిలో చేర్పించా లని.. సిడు పత్తికి పిల్లలను పంపిం చరాదని ... కోరారు.. సీడు పత్తి చేనుకు.. పిల్లలకు తోలుక పైన చట్టరీత్యా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ తెలిపినట్లు వారన్నారు. ఈ కార్యక్రమంలో సారథి ఉద్యోగులు రాహుల్.. కేశవులు.. భూపతి. హజరత్.. కృష్ణ.. స్వామి.. పాల్గొన్నారు

## బదిలీపై వెళ్తున్న 19 మంది వార్డు ఆఫీసర్లకు ఆత్మీయ వీడ్కోలు



ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ హుజూర్ నగర్ స్థానిక టౌన్ హాల్ నందు గురువారం పురపాలక సంఘ పరిధిలో వార్డు అధికారులుగా విధులు నిర్వహించి గ్రామ పాలన అధికారులుగా నియామకం పొంది హుజూర్ నగర్ పురపాలక సంఘ కార్యాలయం నుండి బదిలీపై వెళ్తున్న 19 మంది వార్డు ఆఫీసర్లకు ఆత్మీయ వీడ్కోలు మరియు పురపాలక సంఘంలో సేవలు అందించి పదవి విరమణ పొందిన పిల్లలమర్రి వెంకట నరసమ్మ, శేఖర్ రెడ్డి, జవాన్, మరియు ఇందిరాల సీతారాములు కి పదవి విరమణ కార్యక్రమము నిర్వహించుట జరిగినది ఇట్టి కార్యక్రమములో కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి , కార్యాలయ అన్ని విభాగముల విభాగాధిపతులు, వార్డు ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది మరియు మెప్మా మా ఆర్ పి లు అందరు పాల్గొన్నారు



## వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

### అందించిన కోడూరు శివకుమార్ గౌడ్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం ,కొన్నే గ్రామానికి చెందిన గడ్డల శోభ అనారోగ్యంతో నీలిమ ఆసుపత్రిలో చేరిన విషయం తెలుసుకొని ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి వైద్య ఖర్చులకు గాను 5000ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం గా సామాజికవేత్త, బి ఆర్ఎస్ నాయకులు కోడూరు శివకుమార్ గౌడ్ అందించారు.మాలాంటి పేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడంలో ఎప్పుడూ ముందుంటున్న శివకుమార్ కి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు . మల్లగ అనిల్, చల్ల మంజరేకర్, మైల వెంకటేష్, తదితరులు ఉన్నారు.



## దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రభుత్వ నిధులతో పాటు దాతల సహకారం అవసరంఅంబా భవాని మాత దేవాలయం అభివృద్ధికి 2 లక్షల విరాళం షాద్‌నగర్ :ప్రజా గొంతుక దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఫరూక్‌నగర్ మండల పరిధిలోని శ్రీ అంబా భవాని మాత దేవాలయం అభివృద్ధి కోసం ఫరూక్‌నగర్ పీఎసీసీ చైర్మన్ బక్కన్న యాదవ్, కొందుర్గ పీఎసీసీ చైర్మన్ దామోదర్ రెడ్డి, కేశంపేట పీఎసీసీ చైర్మన్ జగదీశ్వర్, చేగూరు పీఎసీసీ చైర్మన్ అశోక్ లు కలిసి 2 లక్షల రూపాయల విరాళం అందించారు. ఈ విరాళాన్ని గురువారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా దేవాలయ చైర్మన్ ముత్యాల రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రాచీన దేవాలయాలు మన సంస్కృతి, సాంప్రదాయాల ప్రతిబింబం. భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అంబా భవాని మాత దేవాలయ అభివృద్ధి కోసం ఇప్పటికే 50 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులు మంజూరు అయ్యాయి. ప్రభుత్వం అందించే నిధులకు తోడు దాతల సహకారం ఉంటే ఆలయాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చు" అన్నారు. అలాగే సమాజానికి సేవ చేయడం అత్యంత ముఖ్యమని, ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి విరాళం అందించిన దాతలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శివకుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కావలి శ్రీశైలం, మాజీ వార్డు సభ్యుడు నారం శ్రీపాదరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నారం పెంటరెడ్డి, ఆర్ల యాదయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళ నాయకురాలకు కొమ్మూరి పరామర్శ.....

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం,తమ్మడపల్లి గ్రామంలో గత కొద్ది రోజులుగా కాళ్లు ప్యాక్చర్ అయి బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యదర్శి పద్మ మంజుల ని జనగామ నియోజకవర్గ డిసిసి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరిప్రతాపరెడ్డి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. ఆరోగ్యం మంచి చూసుకోవాలని, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా వెంటే ఉండి కాపాడుకుంటామని తెలియజేశారు. వారి వెంట జనగామ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ,మాజీ ఎంపీటీసీ మసూద్ ,తమ్మడపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ రెడ్డి ,మాజీ అధ్యక్షులు స్థానిక రాజు తదితులు పాల్గొన్నారు.



## మృతి చెందిన నాయకుడి కుటుంబానికి పరామర్శ

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ఇటీవల మృతి చెందిన తమ్మడపల్లి గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మూల రాజిరెడ్డి కుటుంబాన్ని జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరీ ప్రతాపరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. ఆ ధైర్య పడవద్దని ఎప్పుడూ అండగా ఉంటామని , మనో ధైర్యాన్ని నింపారు. అనంతరం గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి పయ్యావుల రాజు కు కొద్దీ రోజుల క్రితం ఆక్సిడెంట్ జరగగాపరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజు యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు, మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ ,బచ్చన్నపేట టౌన్ ప్రెసిడెంట్ మహాత్మాచారి, దత్రపు నరేష్ ,సందేల రాము, సద్ది నర్సిరెడ్డి ,కోక్కలకొండ బాబు, ప్రకాష్ ,భాస్కర్ రెడ్డి, తమ్మడపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మేకల రాజు ,స్థానిక రాజు, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.



## గద్వాల గర్జన భారీ బహిరంగ సభకు పోస్టర్ ఆవిష్కరణ...

-బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.కురువ విజయ్ కుమార్...ఈనెల 13 వ తేదీన శనివారం రోజున గద్వాల జిల్లా కేంద్రంలో జరిగే గద్వాల గర్జన భారీ బహిరంగ సభకు ముఖ్య అధితి గా హాజర వనున్న తెలంగాణ భవిష్యత్తు విఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్...గద్వాల జిల్లా కేంద్రంలోని %దీ=ూ% పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్ లో పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ కేటీర్ గారు హాజరయ్యే గద్వాల గర్జన భారీ భహిరంగ సభకు నడిగడ్డలోని భారాస శ్రేణులు పెద్దఎత్తున హాజరై సభను జయప్రదం చేయాలని బిజ్ఞప్తి చేశారు.లికేటీర్ గారి సమక్షంలో వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయని తెలిపారు.కేటీర్ గారి సభతో నడిగడ్డలో వచ్చే స్థానిక ఎన్నికలలో పార్టీ విజయానికి ఎంతో ఉపయోగపడుతుంది అని విజయ్ కుమార్ అన్నారు..కేటీర్ గారి పర్యటనతో గద్వాల %మీూూ% ఏపార్టీలో ఉన్నారో వారు ఏలింగమో తేలిపోతుంది అని విజయ్ కుమార్ అన్నారు..పార్టీలకు, కులాలకు,మతాలకు అతీతంగా ప్రజలందరూ గద్వాల గర్జన సభకు హాజరై కేటీర్ గారి సభను జయప్రదం చేయాలని విజయ్ కుమార్ పిలువునిచ్చారు..ఈకార్యక్రమంలో మంద మల్లికార్జున్,ప్రతాప్ రెడ్డి,రాము,నీలిపల్లి నర్సిములు,అంజి,రాకేష్,కృష్ణ,శ్రీకాంత్,జగదీశ్ తదితరులు..

## మృతుడి కుటుంబానికి అండగా...

### ఆర్థిక సహాయం అందించిన పోతుల రాములు యాదవ్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం,పోచన్నపేట గ్రామానికి చెందిన శ్రీపతి నరసయ్య 80 సంవత్సరాలు అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ వార్త తెలుసుకున్న సామాజికవేత్త , పోతుల రాములు యాదవ్ వారి ఇంటికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని నింపి 5000 రూపాయలు ఆర్థిక సహాయంగా డబ్బులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బుడిగె రామచంద్రం, నీల పాపయ్య, మామిడి ఐలయ్య, కోక్కల కొండ లింగయ్య, కోక్కల కొండ సిద్దయ్య, దత్రపులాజర్, కందుకూరి గోపి, శ్రీపతి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## శక్తి మేర ప్రజలకు సేవా చేయాలి



ప్రజా గొంతుక (పాపన్నపేట, సెప్టెంబర్ 11)భారత ప్రధాని నరేంద్ర మోదీని ప్రజలు ఆశీర్వదించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. గురువారం కొత్తపల్లి లోని ఓ ఫంక్షన్ హాల్ లో మండల స్థాయి సేవా పక్షం కార్యశాల కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవాపక్షంలో భాగంగా స్వచ్ఛ భారత్ కై మొక్కలు నాటాలన్నారు.ప్లాస్టిక్ కవర్ల వినియోగం తగ్గించాలని,రక్తదానం,పరిసరాల పరిశు భ్రత,తమ శక్తి మేర పేద ప్రజలకు సేవా చేయాలన్నారు. చిన్న గ్రామాలకు సోలార్ లైట్లు అందించామని,మిగతా గ్రామాలకు కూడా అందజేస్తామన్నారు.కొత్తపల్లి గ్రామంలో రెండు బోర్లు వేయిస్తామన్నారు. కోవిడ్ సమయంలో కరోనా వ్యాక్సిన్ ఇతర దేశాలకు అందించామన్నారు.భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలిచిందన్నారు. ఈసందర్బంగా పార్టీ జిల్లా,మండల అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్,వడ్ల సంతోష్,నాయకులు గడ్డం శ్రీనివాస్,బైండ్ల సత్యనారాయణ,బికొండ, రాములు,ఆకుల సుధాకర్, బెండవీణ,పట్లోళ్ల మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి




జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 11 ప్రజా గొంతుక న్యూస్ బుగ్గారం మండల కేంద్రం శివారులో పేకాట ఆడుతున్నారని అందిన విశ్వసనీయ సమాచారం మేరకు బుగ్గారం ఎస్సై సతీష్ తన బృందంతో పేకాటరాయుళ్లపై దాడి చేయగ, గ్రామంలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకుని, వారి వద్ద గల రూ. 5640/- సీజ్ చేసి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టనైనది అని తెలిపారు. బుగ్గారం మండల పరిధిలో ఎలాంటి నిషేధిత ఆటలు ఆడడంగాని,ఆటలాడే వారిని ప్రోత్సహించడం గాని చేయరాదని మీ గ్రామంలో పేకాట ఆడుతున్నట్టు తెలిసిన యెడల అట్టి సమాచారాన్ని పోలీసు వారికి తెలియజేసిన, వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం అని బుగ్గారం ఎస్సై సతీష్ తెలిపారు.